

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక :236 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 | వెల : 4/-

## ఎమ్మెల్యేగా దానం

# అనర్హుడే



- పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు
- హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.
- ఆయనపై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది
- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు దానం నాగేందర్ తెలిపారు.
- నాకు ప్రజా క్షేత్రంలో బలం ఉంది కలిసి పని చేస్తాం తప్పకుండా గెలుస్తాం

హైదరాబాద్

దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం వేసిన పిటిషన్?ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటించిన హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీ తరఫున పోటీ చేయడాన్ని తప్పుపట్టిన సుప్రీంకోర్టు, దానం నాగేందర్ పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు ఏమీ లేదని, ఘర్ వాపసీ చట్ట సభలకు వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఆయారాం, గయారాంలు పెరుగుతున్నారని - మిగతా3లో



## ఎంత అధికారం వచ్చినప్పటికీ సేవా మార్గాన్ని వీడం

- సేవా సంకల్ప్ యాత్రలో పాల్గొన్న వారితో సంభాషించిన ప్రదాని మోదీ
- సేవనే తమ పాలన, విలువలకు కేంద్రబిందువన్న ప్రధాని
- ప్రజలకు సేవ చేయడమే తమ ప్రాథమిక లక్ష్యంగా ఉండాలి
- ప్రజలకు సేవ చేస్తే, ఆ సేవే సందేశంగా మారుతుంది

2

## స్పీకర్ చాటున దాక్కోవచ్చని భావించిన రాహుల్, రేవంత్‌లకు ఇది

# సుప్రీం చెంపపెట్టు

- దానం నాగేందర్ అనర్హతను సమర్థించిన సుప్రీంకోర్టు
- ఇది రాహుల్, రేవంత్‌కు తగిలిన చెంపపెట్టు అన్న కేటీఆర్
- ఫిరాయింపుల ద్వారా ప్రజా తీర్పును దొంగిలించాలని చూశారని విమర్శ
- రాజ్యాంగాన్ని కాపాడాలనే కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి బయటపడిందన్న హరీశ్ రావు
- పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని రాహుల్‌కు సవాల్



హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లో చేరి న దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద తనపై అనర్హత వేటు వేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. ఈ విషయంలో జోక్యం చేసుకునేందుకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఈ తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఇది లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిలిన "సుప్రీం చెంపపెట్టు" అని అభివర్ణించారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ, అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి దానం నాగేందర్ చేసిన ప్రయత్నాలు విఫల మయ్యాయని పేర్కొన్నారు. "ఫిరాయింపుల ద్వారా ప్రజా తీర్పును - మిగతా3లో

## హైదరాబాద్ నుంచి

# నందిగామ వరకే

- 6 వరుసలుగా హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం హైవే
- విస్తరణలో కీలక ముందడుగు
- హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం హైవే విస్తరణకు ఎన్‌హెచ్‌ఏఐ టెండర్ నోటిఫికేషన్‌ను జారీ
- హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) 4 నుంచి 6 వరుసలుగా విస్తరించనున్నారు



హైదరాబాద్/విజయవాడ

హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం నేషనల్ హైవే (ఎన్‌హెచ్-65) 4 నుంచి ఆరు వరుసలుగా విస్తరించేందుకు కీలక ముందడుగు పడింది. ఇందులో భాగంగానే హైదరాబాద్ నుంచి నందిగామ వరకు, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు రెండు ప్యాకేజీ లుగా బిడ్‌లను ఆహ్వానిస్తూ ఎన్‌హెచ్‌ఏఐ బుధవారం టెండర్ నోటిఫికేషన్?ను జారీ చేసింది. అయితే ఈ పనులకు సెంట్రల్ ఎకనమిక్ ఎఫైర్స్ కేబినెట్ కమిటీ ఆమోదం లభించాల్సి ఉంది. - మిగతా3లో

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమైన విపక్షాలు



- పార్లమెంటులో తీర్మానం పెట్టేందుకు సన్నాహాలు!
- పార్లమెంటులో తీర్మానం తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం
- ఎన్నికల కమిషన్‌లో భిన్నాభిప్రాయాల అంశం తెరపైకి రాగా విపక్షాల నిర్ణయం!

2

## కాక్రోచ్ పార్టీ 48 గంటల అల్టిమేటం

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై పెరుగుతున్న ఒత్తిడి
- ఈసీలో విభేదాల వ్యవహారంతో రాజకీయ దుమారం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు సీజేపీ 48 గంటల గడువు
- రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరిక
- రానున్న అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్
- ఇప్పటికే విపక్షాల విమర్శల నేపథ్యంలో పెరిగిన ప్రాధాన్యం

2





## మోదీ, అమిత్ షా, సీఈసీ

# దేశ ద్రోహులు

- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అంశంపై ప్రెస్‌మీట్ నిర్వహించిన రాహుల్‌గాంధీ
- సీఈసీ చేసిన పని భారత దేశానికి వ్యతిరేకమైన చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్ అగ్రనేత
- రాజ్యాంగంపై దాడులు చేస్తున్నప్పటికీ ఆయన్ను వారు కాపాడుతున్నారు

2

## మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్‌లపై

## పరువునష్టం పిటిషన్లను

# కోర్టు స్వీకరించింది

- తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేశారంటూ హరీశ్ మండిపాటు
- ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి నిందలు వేస్తున్నారని విమర్శ
- ఇప్పటి వరకు డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం దారుణమని వ్యాఖ్య



హైదరాబాద్

తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లపై ఆధారాలతో క్రిమినల్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు విచారణకు స్వీకరించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తెలిపారు తెలిపారు. ఈ విషయంలో సెప్టెంబర్ 30న తన స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు కోర్టు అనుమతించిందని వెల్లడించారు. నాంపల్లి కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే తమపై ఈ తరహా నీచమైన నిందలు వేస్తున్నారని హరీశ్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లైనా అసెంబ్లీ - మిగతా3లో



## బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు

- తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్..
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్
- ఏపీ, తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్ నియామకం
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్ బాధ్యతలు

ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 రాష్ట్రాలకు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్

- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శుల నియామకం::

2

## 22ఏ భూములపై రిజిస్ట్రేషన్లకు

# గ్రీన్ సిగ్నల్

- 22ఏ జాబితాలోని ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం
- జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతి ఉన్న ప్లాట్లు, భవనాలకు వర్తింపు
- తక్షణమే అమల్లోకి వచ్చిన ప్రభుత్వ తాజా ఆదేశాలు
- వేలాది మంది ఆస్తి యజమానులకు దక్కనున్న భారీ ఊరట
- అక్రమాలపై విచారణకు శ్రీదేవసేన నేతృత్వంలో ప్రత్యేక కమిటీ

హైదరాబాద్

రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేరిన భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేలాది మంది ఆస్తి యజమానులకు భారీ ఊరట కల్పించింది. 22ఏ జాబితాలో ఉన్నప్పటికీ... జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి అనుమతులు పొందిన లేఅవుట్లు, భవనాలకు రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు - మిగతా3లో

# మోదీ, అమిత్ షా, సీఈసీ దేశ ద్రోహులు

దేశంలో ఓటు హక్కును, ఎన్నికల ప్రక్రియను నాశనం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ 'దేశద్రోహులు' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశానికి వారు చేసిన ద్రోహానికి మోదీ, అమిత్ షాపై విచారణ జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. సీఈసీ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో 2024 తర్వాత జరిగిన సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలన్నీ రిగ్గింగ్ అయ్యాయని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌పై ఇతర కమిషనర్లు చేసిన ఆరోపణలపై రాజకీయంగా పెను దుమారం రేగుతున్న వేళ.... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారని ఆరోపించారు. జ్ఞానేశ్‌కుమార్‌ను ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎంపిక చేశారన్న రాహుల్ రాజ్యాంగంపై దాడులు చేస్తున్నప్పటికీ ఆయన్ను వారు కాపాడుతున్నారని ఆరోపించారు. 2024 ఎన్నికలకు ముందు సీఈసీపై చట్టప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఓ చట్టం తెచ్చారని రాహుల్ వెల్లడించారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికలన్నీ రిగ్గింగ్ అయ్యాయని రాహుల్ ఆరోపించారు. ఈ క్రమంలో ఓటు చోరీ.. చివరకు చట్టం చోరీగా మారుతోందని పేర్కొన్నారు. బీజేపీ 30 నుంచి 50 ఏళ్లపాటు అధికారంలో ఉంటుందని మోదీ, అమిత్ షా చెబుతున్నారని రాజకీయాల్లో ఏ నాయకుడు కూడా ఇలా చెప్పరని వివరించారు.



"నేను ఓ రాజకీయ కుటుంబంలో 50ఏళ్లకుపైగా ఉన్నాను. ఏ ప్రజాస్వామ్య వాతావరణంలోనైనా పనిచేసే రాజకీయ నేత ఇలాంటి ప్రకటన చేయలేరు. ఎందుకంటే దేశంలో ప్రభుత్వ వ్యతిరేకత అనే కీలక శక్తి ఉంది. ఏ ప్రభుత్వంపైనైనా వ్యతిరేకత మొదలవుతుంది. అది ఎవరినీ విడిచిపెట్టదు. ఇందిరాగాంధీ బంగ్లాదేశ్ యుద్ధంలో గెలిచి ప్రజాదరణలో శిఖరాగ్రంలో ఉన్నప్పుడు కూడా ఒకటి రెండేళ్లలోనే తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. అలాంటి పరిస్థితే ఎందరో నేతలు ఎదుర్కొన్నారు. కాంగ్రెస్ నేతలతోపాటు ప్రాంతీయ పార్టీలకు కూడా అది జరిగింది. కానీ, ఏవో కారణాల వల్ల నరేంద్రమోదీకి గానీ, అమిత్ షాకు గానీ, బీజేపీకి గానీ అలాంటి పరిస్థితి ఎదురుకావటం లేదు. నేను గాలిలో మాటలు చెప్పటం లేదు. ఆధారాలతోనే చెబుతున్నాను. ఇది 100శాతం నిజం అని నిరూపించటానికి ఇప్పటికే తగినంత సమాచారం ఉంది. దేశ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు, 2024 ఎన్నికలు, శాసనసభ ఎన్నికలు.. అన్నీ కూడా రిగ్గింగ్ అయ్యాయి. ఈ కుట్రలో.. ఆ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న వ్యక్తులనే మనం కుట్రదారులుగా పరిగణించాలి"

### ప్రజాస్వామ్యం ధ్వంసం అవుతుంటే చూస్తూ ఊరుకోబోం

ఓటు చోరీ ద్వారా ఎన్నికైన ఎంపీలు చేసే చట్టాలు అక్రమమని రాహుల్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియనే దొంగిలిస్తున్న మోదీ, అమిత్‌షాపై విచారణ జరగాలన్న ఆయన, ప్రజాస్వామ్యం ధ్వంసం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ నియంత్రణకు అతీతంగా ఉండాలని తాను చేసిన సూచనను మోదీ సర్కార్ బుట్టదాఖలు చేసిందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మోదీ సర్కార్ చేస్తున్న నేరంపై పోరాటం చేస్తామని ప్రకటించారు. దేశంలో అధికార వ్యతిరేకత అనే ఒక ప్రాథమిక శక్తి ఉంటుందని, అది తిరగబడటం మొదలుపెడితే ఎవరినీ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. "జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి. మీరు చేసిన ఈ పని దేశానికి వ్యతిరేకంగా చేసిన ద్రోహం. ఇది కేవలం ఏదో చిన్న ఎన్నికల రిగ్గింగ్ కాదు. ఇది దేశ రాజ్యాంగంపై జరిగిన దాడి. మనదేశ న్యాయ వ్యవస్థపై జరిగిన దాడి. పైగా ఓటు హక్కును రక్షించాల్సిన బాధ్యత గల వ్యక్తి మీరే. దేశంలో ప్రజాస్వామ్యం నాశనమవుతుంటే మేం మౌనంగా కూర్చోం. అందుకు బాధ్యులైన వారికి కచ్చితంగా శిక్ష పడుతుంది. ఈరోజు కాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి అయినా సరే వారు శిక్ష అనుభవించక తప్పదు"

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమైన విపక్షాలు

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. ఈ క్రమంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమయ్యాయి. ఎన్నికల సంఘంలోనే విభేదాలు ఉన్నట్లు జాతీయ మీడియాల్లో వస్తున్న వరుస కథనాల నేపథ్యంలో ఆయనను తొలగించాలని కోరుతున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ ఉభయ సభల్లో తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఈ అభిశంసన తీర్మానం నోటీసులకు సంబంధించి ముసాయిదా రూపొందించే పనిలో ఉన్నారని, న్యాయ నిపుణుల పరిశీలన తీసుకొని ఒకటి రెండు వారాల్లోగా లోక్‌సభ, రాజ్యసభల్లో నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ప్రధానంగా సర్ ప్రక్రియ చుట్టూ తలెత్తిన వివాదాలే ఈ పరిణామానికి కారణంగా నిలిచాయి. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, పునరుద్ధరణ వంటి అంశాలపై ఎన్నికల కమిషన్‌లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయని ఇటీవల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రిపోర్ట్ ప్రకారం- ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత 10 నెలల వ్యవధిలోనే ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలపై కనీసం 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పేర్కొంది. ఇంకా కొన్ని సౌకర్యాలకు సంబంధించిన యాక్సెస్ కోసం గోవా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ఢిల్లీలోని ఎన్నికల సంఘం అధికారులను 7 రోజుల్లో 8 సార్లు సంప్రదించినప్పటికీ స్పందన రాలేదని మరో నివేదికలో తెలిపింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల సంఘం పనితీరుపై



కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.

### సీఈసీపై తృణమూల్ ఎంపీ ఫిర్యాదు

మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా గురువారం ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో సీఈఓ జ్ఞానేశ్ కుమార్‌పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఏకపక్ష నిర్ణయాలు, విధివిధానాల ఉల్లంఘన, ఓటరు జాబితాల్లో మార్పులకు సంబంధించి అవకతవకలకు పాల్పడ్డారంటూ ఆమె ఆరోపణలు చేశారు. సీఈసీ అండ్ ఈసీ యాక్ట్ 2023 సెక్షన్ 16 కింద, ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లు కలిసి తీసుకునే ఉమ్మడి నిర్ణయాలకే చట్టపరమైన రక్షణ (ఇమ్యూనిటీ) వర్తిస్తుందని, ఒంటరిగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్న సీఈసీకి ఈ రక్షణ వర్తించదని ఆమె వాదించారు. కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోద్ తివారీ కూడా ఎన్నికల కమిషన్ తాజా నిర్ణయాలపై తీవ్రంగా విమర్శించారు. సీఈసీపై వస్తున్న ఆరోపణలకు ఎన్నికల కమిషన్ లేదా సీఈసీనే సమాధానం ఇవ్వాల్సి ఉండగా, బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత రణదీప్ సుర్జేవాలా డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని, ఆయనపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ చేయాలని కోరారు. ఈ ఎస్ఐఆర్ కారణంగా 19 రాష్ట్రాల్లో ఏకంగా 13 కోట్ల మందిని ఓటరు లిస్ట్ నుంచి తొలగించారని, కర్ణాటకలోనే 1.08 కోట్ల పేర్లు తొలగించారని ఆరోపించారు. మరో 43 లక్షల మందికి నోటీసులు కూడా ఇచ్చారని మండిపడ్డారు. సీఈసీని తొలగించడానికి ప్రతిపక్షాలు సిద్ధపడటం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ ఇది జరిగింది. ఈ ఏడాదే మార్చిలో ఒకసారి, మళ్లీ ఏప్రిల్‌లో కూడా సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని నోటీసులు సమర్పించాయి. అయితే అప్పుడు సరైనంత సంఖ్యాబలం లేకపోవడం, ఇతర ప్రక్రియల నేపథ్యంలో అవి తిరస్కరణకు గురయ్యాయి. ప్రస్తుతం మరోసారి ఉభయ సభల్లో నోటీసులు ఇచ్చేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి.

### అంత సులభమేం కాదు!

ఇక అత్యున్నత పదవుల్లో ఉన్న వారిని పదవీకాలం పూర్తికాకముందే తొలగించాలనే ప్రతిపాదనను పార్లమెంటులో ప్రవేశపెట్టడాన్ని అభిశంసన తీర్మానం అంటారు. అయితే భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను పదవి నుంచి తొలగించాలంటే అనుసరించాల్సిన ప్రక్రియ కూడా చాలా కఠినంగానే ఉంటుంది. పార్లమెంట్ ఉభయసభల్లోకి వచ్చే అభిశంసన నోటీసును ముందుగా లోక్‌సభ స్పీకర్ లేదా రాజ్యసభ ఛైర్మన్ పరిశీలించి, నోటీసును అంగీకరిస్తే వచ్చిన ఆరోపణలపై విచారణకు ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేస్తారు. విచారణ జరిపి, ఆరోపణల్లో నిజం ఉందని నివేదిక ఇస్తేనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తారు. అక్కడ మళ్లీ మూడింట రెండొంతుల మెజార్టీతో తీర్మానానికి ఆమోదం లభించాలి. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదం కూడా లభించాలి.

# ఎంత అధికారం వచ్చినప్పటికీ సేవా మార్గాన్ని వీడం

రాజకీయాల్లో ఎంత ఎత్తుకు ఎదిగినా ప్రజాసేవే తమకు ప్రధాన మార్గమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్ నుంచి ఢిల్లీ వరకు తమ పాలన, విలువలకు సేవే మూలాధారమని చెప్పారు. ఎంత రాజకీయ అధికారం వచ్చినా సేవా మార్గం నుంచి వైదొలగబోమని పేర్కొన్నారు. 'సేవా సంకల్ప్ యాత్ర' భాగంగా వడనగర్ నుంచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసి వరకు బైక్ యాత్ర చేపడుతున్న సేవా యాత్రికులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

పాలనలో సేవా భావం ఉన్నప్పుడు ప్రతి విధానంలోనూ 'నాగరిక్ దేవో భవ అనే స్ఫూర్తి ప్రతిబింబిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజలకు సేవ చేయడమే తమ ప్రాథమిక లక్ష్యంగా ఉండాలని యాత్రికులకు సూచించారు. సేవ గురించి కేవలం ప్రసంగాలు చేయడం కాకుండా, తమ ఆచరణ ద్వారా దాని సందేశాన్ని ప్రజలకు అందించాలని మోదీ సూచించారు. ప్రజలకు సేవ చేస్తే, ఆ సేవే సందేశంగా మారుతుందని చెప్పారు. 'సేవా పరోమో ధర్మః' అనే భావనతో ముందుకు సాగాలని యాత్రికులకు పిలుపునిచ్చారు. రాజకీయాల్లో ఎంత అధికారం లభించినా, ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా, తమ ప్రాథమిక మార్గం మాత్రం సేవగానే ఉండాలని అన్నారు.

### ప్రజల ఆశీస్సులే బలం

తన జీవిత ప్రయాణానికి ప్రజల ఆశీస్సులే ప్రధాన శక్తిగా నిలిచాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'సేవా భావంతో చేసిన పనులను ప్రజలు గుర్తుంచుకుంటారు. సేవ చేసే వారికి ప్రజల ఆశీస్సులు లభిస్తాయి. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణంలో యువశక్తి పాత్రను మనం అత్యంత బలంగా ముందుకు తీసుకెళ్లాలి. నేటి యువతరమే వికసిత్ భారత్‌కు నిర్మాతలు, అలాగే ఈ అభివృద్ధి ఫలాలను అత్యధికంగా పొందే లబ్ధిదారులు కూడా వారే. ఈ బాధ్యతను నెరవేర్చాలంటే.. క్షేత్రస్థాయిలో భారతదేశాన్ని తెలుసుకోవడం, అర్థం చేసుకోవడం, ప్రతీ సూక్ష్మాంశాన్ని అనుభూతి చెందడం ఎంతో అవసరం. వివిధ ప్రాంతాలు, విభిన్న సామాజిక వర్గాల ప్రజలను కలవడం, వారి కలలు, ఆకాంక్షలను



తెలుసుకోవడం, వారి మాటలను వినడం లాంటివన్నీ చాలా ముఖ్యం. ఈ క్రమంలో మీ జీవితంలో సేవా సంకల్ప యాత్ర కచ్చితంగా ఒక కీలక పాత్ర పోషించనుంది' అని ప్రధాని మోదీ తెలిపారు. యాత్రలో పాల్గొంటున్న వారిని అభినందిస్తూ, తమ ఆరోగ్యం, భద్రతపై కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

### 20 బృందాలు- 35,500 కిమీ ప్రయాణం

'సేవా సంకల్ప్ యాత్ర'లో మొత్తం 20 బృందాలు భాగస్వాములవుతున్నాయి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 7 వరకు సుమారు 35,500 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. వడనగర్ నుంచి వారణాసి అక్కడి నుంచి తిరిగి వడనగర్ వరకు ఈ బృందాలు ప్రయాణించనున్నాయి. ఇది కేవలం మోటార్‌సైకిల్ యాత్ర మాత్రమే కాదని నిర్వాహకులు చెబుతున్నారు. పట్టణాలు, జిల్లాలు, తాలూకాలు, గ్రామాల్లో ఆగుతూ స్థానిక ప్రజలను కలుసుకుని, అక్కడి అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపట్టేలా యాత్రను రూపొందించారు. యాత్రలో భాగంగా చెరువులు, ఆలయాలు, పాఠశాలలు, పార్కులు, ఆసుపత్రులు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టనున్నారు. లబ్ధిదారులతో సమావేశాలు, యువతతో చర్చలు, గ్రామసభలతో సంభాషణలు నిర్వహించనున్నారు. అదేవిధంగా గోసేవ, మొక్కలు నాటే కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం కింద వృక్షారోపణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రధాని మోదీ జన్మదినం, ఆయన ప్రజాప్రతినిధిగా 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 17న ప్రారంభమైన 'సేవా సంకల్ప్ అభియాన్'లో సేవ, ప్రజల భాగస్వామ్యం, దేశ నిర్మాణం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

## బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు




బీజేపీ తమ సంస్థాగత నిర్మాణంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, సంయుక్త ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కూడా కొత్త బాధ్యులను కేటాయించింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్‌ను నియమించారు. ఆయన హైదరాబాద్ కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర సంయుక్త సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కేంద్రంగా పనిచేసేందుకు దశరథ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ మార్పుల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై అధిష్టానం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. జాతీయ స్థాయిలోనూ పలు కీలక నియామకాలు జరిగాయి. జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్‌ను నియమించగా, ఆయనకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా రాష్ట్రాల బాధ్యతలు అప్పగించారు. ఆయన ముంబై కేంద్రంగా పనిచేస్తారు. మరో జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా సౌదాన్ సింగ్‌ను నియమించి, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ బాధ్యతలను కేటాయించారు.

### ఇక ఇతర రాష్ట్రాల విషయానికొస్తే..

మహారాష్ట్రకు అజయ్ జమ్వాల్, బీహార్‌కు భిఖూభాయ్ దల్సానియా, ఝార్ఖండ్‌కు పవన్ సాయి, గుజరాత్‌కు రత్నాకర్, ఉత్తరాఖండ్‌కు ఫణీంద్రనాథ్ శర్మ, పంజాబ్-చండీగఢ్‌కు మంత్రి శ్రీనివాసులు, ఉత్తరప్రదేశ్‌కు ధరమ్‌పాల్, పశ్చిమ బెంగాల్‌కు అమితాబ్ చక్రవర్తిని రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. అసోం, త్రిపుర రాష్ట్రాలకు రవీంద్ర రాజు, హిమాచల్ ప్రదేశ్‌కు సిద్ధార్థన్, ఢిల్లీ-హర్యానాకు పవన్ రాణా, ఛత్తీస్‌గఢ్‌కు కరమ్‌వీర్, మధ్యప్రదేశ్‌కు చంద్రశేఖర్, ఒడిశాకు మానస్ మహంతిని నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలకు సంబంధించిన సర్క్యులర్‌ను పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ అన్ని రాష్ట్ర శాఖలకు పంపించారు.

## కాక్రోచ్ పార్టీ 48 గంటల అల్టిమేటం..



కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్ల మధ్య విభేదాల వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఎస్ఐఆర్ సహా ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రచురించింది. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు నమోదు చేసినట్లు ఆ కథనం పేర్కొంది. దీంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై విపక్షాల విమర్శలు మరింత పెరిగాయి.

ఇప్పటికే కాంగ్రెస్ సహా పలు విపక్ష పార్టీలు జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కూడా రంగంలోకి దిగింది. జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లో రాజీనామా చేయాలని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అల్టిమేటం ఇచ్చారు. గడువులోగా రాజీనామా చేయకపోతే ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారు. ఈ క్రమంలో, సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ తమ డిమాండ్లను వెల్లడించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాతో పాటు ఆయనకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలను 2025 నాటి స్థాయికి పునరుద్ధరించాలని కోరారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన ఫైళ్లను సుప్రీంకోర్టు నేతృత్వంలోని కమిటీ అధీనంలో ఉంచాలన్నారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన ప్రస్తుత చట్టాన్ని రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశారు. గతంలో నీట్ పేపర్ లీక్ వ్యవహారం, అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా కూడా సీజేపీ ఇలాంటి ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. చివరకు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి వారి డిమాండ్లను నెరవేర్చింది. తాజాగా ఎన్నికల సంఘంపై ఆందోళనకు పిలుపునివ్వడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఇక పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం జ్ఞానేశ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్‌కు ముందు ఉన్న ఓటర్ల జాబితా ఆధారంగా పశ్చిమ బెంగాల్‌లో తాజా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా విపక్షాలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కూడా సీఈసీ రాజీనామా డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర నేతలు ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఎన్నికల ప్రక్రియపై ఇప్పటికే తాము వ్యక్తం చేసిన అభ్యంతరాలకు తాజా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం బలం చేకూర్చుతోందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా స్పందించారు. జ్ఞానేశ్ కుమార్ హయాంలో ఇకపై ఎన్నికలు నిర్వహించకూడదనిడిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలోనే నిర్ణయాలపై అభ్యంతరాలు నమోదైనట్లు వచ్చిన సమాచారం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే మరింత తీవ్రంగా స్పందించారు. జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించడంతో పాటు జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషనర్లు నమోదు చేసిన అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరగాలని కోరారు. మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణలను ఖండించింది. కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు, రాతపూర్వక అభిప్రాయాలు నమోదు కావడం అంతర్గత చర్చల్లో సాధారణమేనని స్పష్టం చేసింది. ఎస్ఐఆర్‌తో పాటు గత ఏడాది తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల సంఘం తెలిపింది. ఇదే సమయంలో బీజేప విపక్షాల విమర్శలను తప్పుబట్టింది. ఎన్నికల కమిషనర్ల మధ్య చర్చలు, భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమేనని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఎస్ఐఆర్ విషయంలో తుది నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే తీసుకున్నామని చెప్పారు. దీంతో సీఈసీపై విపక్షాల విమర్శలు ఒకవైపు, ఎన్నికల సంఘం వివరణ మరోవైపు కొనసాగుతున్నాయి. ఇప్పుడు సీజేపీ ఇచ్చిన 48 గంటల గడువు ఈ వ్యవహారానికి కొత్త మలుపు తీసుకొచ్చింది. గడువు పూర్తయ్యాక సీజేపీ ఎలాంటి కార్యాచరణ చేపడుతుంది? ఇతర విపక్ష పార్టీలు దానికి మద్దతు ఇస్తాయా? దేశవ్యాప్త ఆందోళనలకు ఈ అంశం దారితీస్తుందా? అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## కర్ర వినాయకున్ని పూజించిన కలెక్టర్

**బోసి గ్రామంలో కర్ర వినాయకునికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు**



**నిర్మల్ :** నిర్మల్ జిల్లా తానూరు మండలం బోసి గ్రామంలోని ప్రసిద్ధ కర్ర వినాయకుని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. స్థానిక శివాలయంలోని గణేశునికి, శివునికి పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు మొత్తం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. పండుగలన్నీ కలిసి మెలసి జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్** గోదావరి పుష్కరాలకు బాసరకు వచ్చే భక్తులందరికీ అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బాసరలో పుష్కరాల పనులను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల పార్కింగ్, వీఐపీ, వీవీఐపీ ల పార్కింగ్, హెలిప్యాడ్ నిర్మించనున్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల రాకపోకల సామర్థ్యానికి అనుగుణంగా పార్కింగ్ స్థలాలను ఆయా మార్గాలవారీగా ఏర్పాటు చేయాలన్నారు. ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలన్నారు. భక్తుల అవసరాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సంబంధిత అధికారులు అంతా పుష్కరాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని చెప్పారు. అనంతరం నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించింది

**బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం**

**బాధిత చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి స హకారం**

**ఘటనపై రాజకీయాలు చేయడం సరికాదు**

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీ సీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గురు వారం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాదం అనంతరం ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామ ర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య ప రిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులకు సూచించారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని ఎమ్మెల్యే తెలిపా రు. సంబంధిత శాఖ మంత్రి తో మాట్లాడి, వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థి తిని సమీక్షించాలని సీఎం సూచించారని చెప్పారు. సీఎం ఆదేశాల మేర కు మంత్రి కూడా రిమ్స్ ఆసుపత్రిని సందర్శించి ఘటనపై అధికారు లను అడిగి వివరాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటన జరిగిన సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సింది పోయి ప్రతిపక్షాలు అనవసరంగా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాద ని ఎమ్మెల్యే అన్నారు. బి ఆ ర్ ఎస్, టి ఆర్ఎస్ నాయకు లు నోటికి వచ్చిన విధంగా తప్పుడు సమాచారంతో ముఖ్యమంత్రి పై, రాష్ట్ర ప్ర భుత్వంపై నిందలు వేయ డం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనల సమయం లో మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబాలకు అండ గా నిలవాలని, రాజకీయ స్వలాభం కోసం బాధితుల ఆవేదనను రాజకీయ అంశంగా మార్చడం సరికాదని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, విద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్య తనిస్తూ పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఘట నలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే అర్హత ఉన్న కుటుంబ సభ్యులకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల కల్పనకు సంబంధించి మంత్రి తో మాట్లాడి, సాధ్యమైనంత మేరకు స హాయం అందించేందుకు కృ షి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుడు నరేష్ జా దవ్, జిల్లా ప్రధాన కార్య దర్శి ఏనుగు లక్ష్మారెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జనంలో నిబంధనలు ఉల్లంఘిస్తేకఠినచర్యలు




**ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి**

**అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన డీజేలు, సౌండ్ సి స్టమ్‌లపై కేసులు**

**కచ్కంటి, భరంపూర్ గ్రామాల్లో డీజేలు, వాహనాలు సీజ్**

**30 పోలీస్ యాక్ట్, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు తప్పనిస రిగా పాటించాలి**

గణపతి నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాం ఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేం దుకు పోలీసులు పటిష్టమై న బందోబస్తు ఏర్పాటు చేసి నట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల సంద ర్భంగా అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో ప్రజలకు అసౌక ర్యం కలిగిస్తూ, ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 23న కచ్కంటి గ్రామంలో గణపతి నిమజ్జన బందోబస్తు సందర్భంగా అనుమతి లేకుండా వాహనంలో డీజే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి అధిక శబ్దంతో వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసు సిబ్బంది ఫిర్యాదు మేరకు డీజే యజమాని వావల్కర్ కళ్యాణ్, యాదవ్ పై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి చట్టపరమై న చర్యలు చేపట్టారు. తలమడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని భరంపూర్ గ్రామంలో గణపతి నిమజ్జన ఉత్సవాల సందర్భంగా రెండు గణపతి మండపాల మధ్య డీజే సౌండ్‌పై పోటీ ఏర్పడి, గొడవలకు దారితీసే పరిస్థితులు ఏర్పడినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఆదేశాలను ఉల్లం ఘిస్తూ డీజేలు నిర్వహి స్తున్న ముగ్గురిపై కేసు నమో దు చేసి, రెండు డీజే సౌండ్ సిస్టమ్‌లతో పాటు బొలెరో మ్యాక్స్ వాహనా న్ని సీజ్ చేశారు. గణపతి నిమ జ్జన ఉత్సవాల సంద ర్భంగా డీజేలు ఏర్పాటు చేయాలంటే ముంద స్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని డీ ఎస్పీ స్పష్టం చేశారు. 30 పోలీస్ యాక్ట్, సుప్రీంకోర్టు మార్గ దర్శకాలను ఉల్లంఘి స్తూ అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం, పోలీసుల సూచనలు పాటించక పోవడం, ఇతర మండపాలతో పోటీకి దిగడం లేదా గొడవ లకు దారితీసే విధంగా వ్యవహరించడం వంటి చర్యలను ఉపేక్షించబోమని తెలిపారు. ప్రజ లందరూ పోలీసులకు సహకరిస్తూ గణపతి నిమజ్జన కార్యక్రమాలను భక్తి భావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, నిబంధన లు ఉల్లంఘిం చేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# రేషన్ కార్డులు... తర్వాత ఫించన్లు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కేవలం రాజకీయంగా విపక్షాలకు ముచ్చెమటలు పట్టించడమే కాకుండా సామాన్య ప్రజలకు పథకాలు విస్తృతంగా అందించి క్షేత్రస్థాయిలో పట్టు పెంచుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న లక్షలాది కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పట్టాలెక్కించిన కాంగ్రెస్ సర్కార్.. ఇప్పుడు మరో సంచలన నిర్ణయం దిశగా అడుగులేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎదురుచూస్తున్న అర్హులందరికీ అక్టోబర్ నుంచే కొత్త సామాజిక పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే దసరా పండుగకు ముందే లబ్ధిదారుల చేతుల్లో ఈ పింఛన్ నగదు ఉండేలా చూడాలని అధికారులకు అత్యున్నత స్థాయి నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన, వెరిఫికేషన్ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ఆదేశాలు అందాయి. ఎక్కడా చిన్నపాటి జాప్యానికి కూడా తావులేకుండా, అవసరమైతే మండల, గ్రామ స్థాయిల్లో అదనపు సిబ్బందిని యుద్ధప్రాతిపదికన నియమించుకోవాలని ప్రభుత్వం అధికార యంత్రాంగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క అర్హుడికి పెన్షన్ అందేలా పూర్తి పారదర్శకతతో రికార్డులను సిద్ధం చేయాలని, ఎవరి వద్ద నుంచి ఎలాంటి సిఫార్సులు ఆశించకుండా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారుల తుది జాబితాను ఖరారు చేయాలని అధికార వర్గాలు ఆదేశించాయి. సమాజంలో అత్యంత నిస్సహాయ స్థితిలో ఉన్న ఒంటరి మహిళలు, వితంతువుల పింఛన్ దరఖాస్తులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏళ్ల తరబడి కొత్త పింఛన్లు మంజూరు కాక, వృద్ధులు, వితంతువులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగిన దుస్థితిని కాంగ్రెస్ నాయకత్వం గుర్తు చేస్తోంది. ఇప్పుడు అర్హత ఉన్న ఏ ఒక్క ఒంటరి మహిళ లేదా వితంతువు మిగిలిపోకుండా వంద శాతం కవరేజ్ సాధించాలని నిర్ణయించడం ద్వారా.. మహిళా ఓటు బ్యాంకులో కాంగ్రెస్ గ్రాఫ్‌ను అమాంతం పెంచేలా పక్కా గ్రౌండ్ లెవల్ ప్లాన్ సిద్ధమైంది. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అట్టడుగు వర్గాల్లో ప్రభుత్వానికి తిరుగులేని సానుకూలతను తీసుకువస్తుందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## నిమజ్జన పంచాయితీ

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనాల వేళ హుస్సేన్‌సాగర్ పరిసరాల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. నిమజ్జనాలు చేయకుండా గ్రిల్స్ ఏర్పాటు చేశారు. అయితే వాటిని భాగ్యనగర్ ఉత్సవ సమితి తొలగిస్తోంది. దీంతో అందరూ అసలు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు చేయడం లేదని అ?కుంటున్నారు. కానీ .. సాంకేతికంగా హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనాలు జరుగుతున్నాయి కానీ, ట్యాంక్ బండ్ ప్రధాన రోడ్డు వైపు మాత్రం అధికార యంత్రాంగం కఠినమైన ఆంక్షలు అమలు చేస్తోంది. ట్యాంక్ బండ్ వైపు నిమజ్జనాలను అడ్డుకోవడానికి ప్రధాన కారణం తెలంగాణ హైకోర్టు, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయడం వల్ల సరస్సు తీవ్రంగా కలుషితమవుతోందంటూ పర్యావరణవేత్తలు కోర్టులను ఆశ్రయించారు. దీనిపై విచారించిన న్యాయస్థానాలు.. సహజ సిద్ధమైన సరస్సులను కాపాడుకోవాలని, రసాయనాలు కలిసిన పీవోపీ విగ్రహాలను సాగర్ మధ్యలోకి నేరుగా వేయకూడదని తేల్చిచెప్పాయి. కేవలం మట్టి విగ్రహాలను లేదా సహజ రంగులు వాడిన ప్రతిమలను మాత్రమే అనుమతించాలని, నిమజ్జనం అనంతరం వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చాయి. హుస్సేన్‌సాగర్‌లోని ఒక భాగాన్ని ప్రధానంగా ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్, పీవీ మార్గ్ వైపు సాంకేతిక వెసులుబాట్లతో నిమజ్జనాలకు ఉపయోగిస్తున్నారు. నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ వైపు రోడ్లు వెడల్పుగా ఉండటం, భారీ హైడ్రాలిక్ క్రేన్లు నిలపడానికి తగినంత స్థలం ఉండటం, కృత్రిమ చెరువులు అందుబాటులో ఉండటంతో పాటు క్రేన్ల ద్వారా నిమజ్జనం చేసిన వెంటనే వ్యర్థాలను వెలికితీయడానికి అనువుగా ఉంటుంది. కానీ ట్యాంక్ బండ్ వైపు అలా కాకుండా, ఇటీవల కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులు చేపట్టి ఫుట్‌పాత్‌లు, గ్రానైట్ టైల్స్, చారిత్రక విగ్రహాలను ఏర్పాటు చేశారు. అక్కడ భారీ క్రేన్లు నిలిపి వేలాది వాహనాలను అనుమతిస్తే ట్రాఫిక్ స్తంభించడమే కాకుండా, నగర ప్రధాన రహదారి ధ్వంసమవుతుందన్నది పోలీసుల వాదన. అయితే భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి భక్తుల వాదన పూర్తిగా భిన్నంగా ఉంది. దశాబ్దాలుగా ట్యాంక్ బండ్ ప్రధాన రహదారి మీదుగానే వినాయకుల ఊరేగింపులు సాగాయని, ఇది తరతరాలుగా వస్తున్న సాంప్రదాయమని వారు వాదిస్తున్నారు. ట్యాంక్ బండ్ వైపు బారికేడ్లు కట్టి భక్తులను పూర్తిగా నిలువరించడం హిందూ సంప్రదాయాలను అడ్డుకోవడమేనని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సంపాదకీయం

# ప్రియాంకే ఎక్కువ క్రౌడ్ పుల్లరా

కాంగ్రెస్ నాయకత్వంలో అంతర్గతంగా ఒక కీలకమైన వ్యూహాత్మక మార్పు జరుగుతోంది. రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను, ప్రచార సారథ్యాన్ని రాహుల్ గాంధీ కంటే ప్రియాంక గాంధీ వాద్రాకే అప్పగించాలని భావిస్తున్నారు. రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత స్థానానికే పరిమితమవుతుండగా.. క్షేత్రస్థాయిలో అసెంబ్లీ ఎన్నికల బాధ్యతను ప్రియాంక భుజాలకెత్తేలా రోల్ డివిజన్ జరుగుతోందిరాష్ట్రాల ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ప్రచార శైలికి వస్తున్న ప్రజా స్పందన, ఆమె సక్సెస్ రేట్. గతంలో హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక ఎన్నికల్లో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో బిజీగా ఉన్నప్పుడు సైతం ప్రియాంక నేతృత్వంలో సాగిన దూకుడు ప్రచారం కాంగ్రెస్‌కు అద్భుత ఫలితాలనిచ్చింది. ముఖ్యంగా ఆమె ప్రసంగించే తీరు, ప్రజలతో మమేకమయ్యే విధానం, తన నాయనమ్మ ఇందిరా గాంధీని గుర్తుకు తెచ్చే హావభావాలు ఉత్తర, మధ్య భారత ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటాయి. స్థానిక నేతల మధ్య ఉండే గ్రూపు తగాదాలను చక్కదిద్దడంలోనూ, మహిళా ఓటర్లను ప్రభావితం చేయడంలోనూ ప్రియాంక అనుసరించే శైలి రాహుల్ కంటే చాలా ఎక్కువ ప్రభావాన్ని చూపుతోంది.కాంగ్రెస్ నాయకత్వంలో అంతర్గతంగా ఒక కీలకమైన వ్యూహాత్మక మార్పు జరగబోతున్నట్లు తెలుస్తోంది. రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను, ప్రచార సారథ్యాన్ని రాహుల్ గాంధీ కంటే ప్రియాంక గాంధీ వాద్రాకే అప్పగించాలని భావిస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను స్థానిక అంశాలపైనే ఉంచడం కాంగ్రెస్‌కు సాధ్యమవుతోంది. ఎంపీగా గెలిచిన తర్వాత ప్రియాంక కేవలం తెరవెనుక సంస్థాగత సర్దుబాట్లు చూసే నాయకురాలిగా కాకుండా.. పూర్తిస్థాయి మాస్ లీడర్‌గా ఆమెను ముందంజలో ఉంచాలని కాంగ్రెస్ పెద్దలు డిసైడ్ అయ్యారు.కానీ “రాహుల్‌ను అసెంబ్లీ ఎన్నికల బాధ్యతల నుంచి తప్పించి, ప్రియాంకకు అప్పగిస్తున్నారు” అని చెప్పడానికి ప్రస్తుతం పరిస్థితులు సరిపోవు.మోదీ వర్సెస్ రాహుల్ గా మార్చి రాష్ట్ర స్థాయి ఎన్నికలను సైతం జాతీయీకరణ చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోంది. అయితే, ప్రియాంక రంగంలోకి దిగితే ఆ సమీకరణం మారుతుంది. ఆమె స్థానిక సమస్యలు, ధరల పెరుగుదల, మహిళా సంక్షేమం, నిరుద్యోగం వంటి అంశాల చుట్టూనే ప్రచారాన్ని నడిపిస్తూ బీజేపీపై ఎదురుదాడి చేస్తారు. దీనివల్ల రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను స్థానిక అంశాలపైనే ఉంచడం కాంగ్రెస్‌కు సాధ్యమవుతోంది. ఎంపీగా గెలిచిన తర్వాత ప్రియాంక కేవలం తెరవెనుక సంస్థాగత సర్దుబాట్లు చూసే నాయకురాలిగా కాకుండా.. పూర్తిస్థాయి మాస్ లీడర్‌గా ఆమెను ముందంజలో ఉంచాలని కాంగ్రెస్ పెద్దలు డిసైడ్ అయ్యారు.ఈ అంశంలో కొన్ని సవాళ్లు లేకపోలేదు. ప్రియాంక ఇమేజ్ ఎంత ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ.. స్థానిక బలమైన నాయకత్వం, గ్రౌండ్ లెవల్ బూత్ మేనేజ్‌మెంట్ లేకపోతే కేవలం వ్యక్తుల చరిష్మాతోనే ఎన్నికలను గెలవలేమని గత ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో నిరూపితమయింది. కాంగ్రెస్ ఇప్పటికే కొన్ని రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలను నియమిస్తూ, ఎన్నికల రాష్ట్రాలపై ప్రత్యేకంగా దృష్టి పెడుతోంది.అయితే ముఖ్యమైన విషయం ఏమిటంటే, 2027 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీనే ప్రచారాన్ని నడిపిస్తారని కొత్త రాష్ట్ర ఇన్‌చార్జి సచిన్ పైలట్ స్పష్టంగా చెప్పారు.ఉత్తరాఖండ్‌లో కూడా కాంగ్రెస్ ప్రణాళికలో ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముగ్గురూ ప్రచారంలో పాల్గొనడం కనిపిస్తోంది. అంటే ఇప్పటి వరకు “రాహుల్‌కు అసెంబ్లీ ఎన్నికల నుంచి పూర్తిగా విముక్తి” అనే సూచనలు కనిపించడం లేదు.అవును. దీనికి ఒక ముఖ్యమైన ఉదాహరణ 2026 అసోం ఎన్నికల సమయంలో కనిపించింది. కాంగ్రెస్ ప్రియాంక గాంధీని అస్సాం చైర్‌పర్సన్‌గా నియమించింది. ఈ కమిటీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన ప్రక్రియలో కీలక పాత్ర పోషించింది.అంటే ప్రియాంక పాత్ర కేవలం సభల్లో ప్రచారం చేయడం వరకు కాకుండా టికెట్ల ఎంపిక, రాష్ట్ర స్థాయి ఎన్నికల వ్యూహం, సంస్థాగత సమన్వయం వంటి అంశాల వైపు కూడా విస్తరిస్తున్న సంకేతాలు ఉన్నాయి.అయితే ఇదే సమయంలో ఒక ఆసక్తికరమైన వ్యత్యాసం ఉంది. 2027 ఉత్తరప్రదేశ్ ఎన్నికల కోసం కాంగ్రెస్ చేపడుతున్న పునర్వ్యవస్థీకరణను పరిశీలించిన పార్టీ రాహుల్ గాంధీ బృందానికే జఖ ప్రచార బాధ్యతను ఎక్కువగా అప్పగించే దిశలో ఉందని పార్టీ వర్గాలను ఉటంకించింది.ఆగస్టులో జరిగిన యూపీ కాంగ్రెస్ సమావేశానికి రాహుల్, ఖర్గే హాజరైనా, ప్రియాంక హాజరు కాలేదని కూడా ఆ కథనం పేర్కొంది. కాబట్టి ప్రస్తుతం కనిపిస్తున్నది , కాంగ్రెస్ సంక్షోభంలో ఉన్న ప్రతిసారీ ఒక సంజీవనిలా కనిపించే ప్రియాంక ఫ్యాక్టర్‌ను.. ఈసారి పూర్తిస్థాయిలో ప్రయోగించి అసెంబ్లీ పోరుల్లో బీజేపీని నిలువరించాలని అధిష్ఠానం గట్టి పట్టుదలతో ఉంది. రాహుల్-ప్రియాంకల ఈ సరికొత్త పవర్ షేరింగ్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాల స్థాయిలో ఎంతవరకు పునరుజ్జీవాన్ని తెస్తుందో రాబోయే ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.

### ప్యారడైజ్

# సామాన్యుడి నుంచి తిరుగుబాటు నాయకుడిగా?

పారడైజ్’ సినిమాకు వచ్చిన బజ్, క్రేజ్ మరే సినిమాకూ రాలేదు. కేవలం జడల్ లుక్, రెండే రెండు పాటలతో ఇంత హైప్ తెచ్చుకోగలిగింది. ట్రైలర్ లేకుండానే ఈ సినిమా గురించి జనం మాట్లాడుకొనేలా, ఎదురు చూసేలా చేసింది. నాని కెరీర్‌లో కాస్ట్లీ సినిమా ఇది. ప్రీ రిలీజ్ బుకింగ్స్ కూడా అదే రేంజ్ లో కనిపించాయి. ఓ టాప్ హీరో, టైర్ 1 హీరో సినిమాకు కనిపించే హడావుడి.. పారడైజ్ విషయంలో కనిపించింది. ఈ సినిమా కొడితే ? నాని ఇంకో పది మెట్లు పైకి ఎదుగుతాడు. శ్రీకాంత్ ఓదెల అనే దర్శకుడు స్టార్ హీరోల కంట్లో పడతాడు. తెలుగు చిత్రసీమ కి సరికొత్త జోష్ వస్తుంది. ఇన్ని జరగాలంటే పారడైజ్ పంట పండాలి. మరి.. పారడైజ్ ఈ హైప్‌ని, క్రేజ్‌ని, అంచనాల్నీ అందుకోగలిగిందా? దేశానికి వచ్చిన స్వాతంత్ర్యం తమ వరకూ రాని సవారీ జాతి కథ ఇది. హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న పారడైజ్ ప్రాంతం అది. దాదాపు 5 వేలమంది సవారీలు అక్కడ ఎలాంటి గుర్తింపు లేకుండానే బతికేస్తుంటారు. అసలు వాళ్లు జనాభా లెక్కల్లోనే లేరు. ఆ ప్రాంతాన్ని షికంజా మాలిక్ (మోహన్ బాబు) నియంతలా పరిపాలిస్తుంటాడు. సవారీలకు ఎట్టిపరిస్థితుల్లోనూ గుర్తింపు రాకుండా చూసుకొంటుంటాడు. సవారీ జాతిలో సమ్మక్క (సోనాలీ కులకర్ణి) ఓ ధిక్కార స్వరం. ఆమెకు పుట్టినవాడే.. జడల్ (నాని). అమ్మంటే.. జడల్ కు అసహ్యం. చిన్నప్పుడే హత్యానేరంపై జైలుకి వెళ్లి? పద్నాలుగేళ్ల తరవాత తిరిగొస్తాడు. తన ఆశయం? షికంజా మాలిక్ ని చంపడమే. మరి? జడల్ ఆశ నెరవేరిందా? సవారీలకు గుర్తింపు ఎలా వచ్చింది? ఈ కథలో సుబ్బు (కయాడు లోహర్) పాత్రేమిటి? పారడైజ్ లో చిన మాలిక్ (రాఘవ్ జుయల్) సృష్టించిన విధ్వంసం ఎట్టిది? ఇవన్నీ? పారడైజ్ సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.ఒక ప్రాంతం, అక్కడ అణగదొక్కడబడిన జాతి, ఆ జాతిపై ఆధిపత్యం చెలాయించే విలన్, వాడికో మూర్ఖపు కొడుకు? విలన్ పై తిరుగుబాటు చేసే హీరో ? ఇదంతా చాలా పురానా ఫార్ములా. ఛత్రపతిలో చూసింది ఇలాంటి కథే. ఆ తరవాత చాలామంది దర్శకులు.. ఈ పాయింట్ పట్టుకొని సినిమాలు తీశారు. ఇప్పుడు శ్రీకాంత్ ఓదెల కూడా అదే చేశాడు. అయితే పాత కథల్ని కొత్తగా చెప్పాలన్న సూత్రాన్ని మాత్రం శ్రీకాంత్ కాస్తో కూస్తో ఒంట బట్టించుకొన్నాడు. అందుకే పారడైజ్ అనే ఓ ప్రపంచాన్ని సృష్టించాడు. హీరో చేతికి పచ్చబొట్టు (అదేంటో అందరికీ తెలుసు) పొడిపించాడు. హీరోకి జడలు వేశాడు. హీరోయిన్ పాత్రని సైతం డిఫరెంట్ గా రాయాలనే చూశాడు. వెబ్ సిరీస్ పాట్రన్ అలవాటు పడుతున్న ప్రేక్షకుల కోసం సినిమాని చాప్టర్లుగా డివైడ్ చేశాడు. ఇలా చాలా చాలానే ప్రయత్నించాడు. ఇన్ని చేసినా.. అసలు సిసలైన ఎమోషనల్ కనెక్షన్ అనేది ఇవ్వడం మర్చిపోయాడు. అది లేక.. హై ఓల్టేజ్ సీన్లు అని దర్శకుడు మనసులో అనుకొని, భారీగా తీసిన వన్నీ బోల్తా పడిపోయాయి. చాప్టర్ కీ చాప్టర్ కీ మధ్య ఓ కనెక్షన్ అనేది బిల్డ్ అవ్వలేదు. అసలు ఈ చాప్టర్ల గోలేంటి? అని కూడా అనిపిస్తుంటుంది. తెరపై అన్నీ ఉన్నా ? ఏదో మిస్ అవుతున్న ఫీలింగ్ కొన్నిసార్లు కలుగుతుంటుంది. ఆ ఏదో ఏమిటన్నది చాలా సినిమాల్లో అర్థం కాదు. పారడైజ్‌కి ఆ గొడవ లేదు. ఎమోషన్ మిస్సవుతుంది అనే సంగతి ప్రతీ సీన్‌లోనూ ప్రేక్షకుడికి అర్థం అవుతూనే ఉంటుంది. దర్శకుడికి ఆ సంగతి అర్థం కాలేదు.పారడైజ్ కోసం శ్రీకాంత్ సృష్టించుకొన్న సెటప్పులు బాగున్నాయ్. ఆ సెటప్పుల్లో ఉన్న పాత్రలు రెగ్యులర్ గా ఉన్నా ? కావల్సినంత ఎమోషన్ బిల్డప్ అవ్వడానికి ఈమాత్రం సరుకు సరిపోతుంది. కానీ.. దర్శకుడు ఎమోషన్ అనేది పైపై పూతే అనుకొన్నాడు. అందుకే చాలా సన్నివేశాల్లో ఎమోషన్ ఒక కోటింగ్ లానే కనిపిస్తుంది తప్ప? దాన్ని ప్రేక్షకుడు పూర్తి స్థాయిలో ఆస్వాదించేలా చేయలేకపోయాడు. సినిమా ప్రారంభమైన తొలి పది నిమిషాల్లో ఓ హై వస్తుంది. పారడైజ్ ప్రాంతాన్ని సమ్మక్క మాటల ద్వారా పరిచయం చేయడం, జైల్లో హీరో క్యారెక్టర్ ని రివీల్ చేయడం, కథలోని కాన్‌ఫ్లిక్ట్ ఏమిటన్నది అర్థమయ్యేలా చెప్పడం? ఇవన్నీ తొలి పది నిమిషాల్లోనే జరిగిపోతుంది. హీరో ఎప్పుడైతే పారడైజ్ లో అడుగు పెట్టాడో అక్కడ నుంచి గేమ్ మొదలవ్వాలి. కానీ.. అక్కడ విచిత్రంగా మాలిక్ పాత్రని సైడ్ చేసేశారు. ఇక నుంచి నేను మీకు కనిపించను?నా బాధ్యత అంతా నా కొడుకు తీసుకొంటాడు అని మోహన్ బాబు తో చెప్పించి, ఆ పాత్రని హైడ్ చేయడం చాలా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇది స్క్రీన్ ప్లే పరంగా దర్శకుడు చేసిన పెద్ద పొరపాటు. ఓరకంగా ఎస్కేపిజం. మోహన్ బాబు లాంటి విలన్ ని పెట్టుకొని, హీరోతో విలన్ కు కావాల్సిన కాన్‌ఫ్లిక్ట్ వేసుకొన్నా? వీరిద్దరూ ఎప్పుడు ఎదురుపడితే అప్పుడు కథ అయిపోతుందని భయపడ్డ దర్శకుడు? విలన్ ని హీరో కంట కనిపించకుండా దాచేయడం అనేది పెద్ద మిస్టేక్. ఆ స్థానంలో విలన్ కొడుకుని తీసుకొచ్చినా? దమ్ము సరిపోలేదు. నువ్వు ఎం.ఎల్.ఏవి అవ్వడం కాదు కదా, కనీసం నామినేషన్ కూడా వేయించనివ్వను..అని హీరో ఛాలెంజ్ చేయడం వరకే సరిపోయింది తప్ప, అందుకోసం జడల్ చేసిందేమిటన్నది అర్థం కాదు, ఈ గ్యాప్ ఫిల్ చేయడానికి హీరోయిన్ సుబ్బు పాత్రని ప్రవేశ పెట్టారు. సుబ్బు కథ ఇంచుమించుగా సమ్మక్క కథలానే ఉంటుంది. సమ్మక్క తన బిడ్డని కాపాడుకోవడానికి వేశ్య అయ్యింది. సుబ్బు.. తన తండ్రి పరువు నిలబెట్టడానికి తప్పుడు దారిలో వెళ్లింది. అంతే తేడా. ఇంట్రవెల్ లో ఒకటో రెండో తలకాయలు గాల్లో లేచిపోతే.. ఎమోషన్ వచ్చేస్తుంది అనుకొంటే పొరపాటు. ఆ పొరపాటు శ్రీకాంత్ ఓదెల కూడా చేసేశాడు. ఇంట్రవెల్ లో విలన్ కొడుకుని చంపి? విలన్ ఇంట్లో సవారీ గ్యాంగ్ తో సహా అడుగుపెడతాడు హీరో. అక్కడ మళ్లీ? మోహన్ బాబు ఉండడు. ఉంటే గనుక.. ఈ కథ ఇంట్రవెల్ దగ్గరే అయిపోదును. కాబట్టి? హీరో ? విలన్.. ఇంట్రవెల్ లో కూడా ఎదురు పడకుండా చూసుకోగలిగాడు దర్శకుడు.సెకండాఫ్ లో కూడా కథ అక్కడక్కడే గింగిరాలు తిరుగుతుంటుంది. ఓ సందర్భంలో మాలిక్ కి? జడల్ వార్నింగ్ ఇస్తాడు. అక్కడ ఈ సినిమా పూర్తిగా పడిపోయింది. ఎందుకంటే? విలన్, హీరో ఎదురుపడే తొలి సన్నివేశాన్ని దర్శకుడు ఎంత రసవత్తరంగా రాసుకొంటాడో అనిపిస్తుంది. దాన్ని చాలా డల్ మోడ్ లో చూపించాడు దర్శకుడు. ఆ తరవాత? ప్రత్యేక దేశం ఏర్పాటు, టీచర్లనీ, డాక్టర్లనీ కిడ్నాప్ చేయడం.. ఇలా కొంత డ్రామా నడిపించాడు. సడన్ గా కేసీఆర్‌ని పోలిన పాత్ర (ప్రియదర్శి) ఎంట్రీ ఇస్తుంది. అసలు ఈ పాత్ర అవసరం ఏమిటో దర్శకుడికే తెలియాలి. అనవసరంగా ఒక పార్టీ ముద్రని వేసుకోవడం మినహాయిస్తే కొత్తగా వచ్చే ఉపయోగం ఏమీ లేదు. టాడా యాక్ట్ అంటూ మరో ఎపిసోడ్ ముందుకు వస్తుంది. ఆ తరవాత.. క్లైమాక్స్ ఫైట్. విచిత్రం ఏమిటంటే.. విలన్ లేకుండానే క్లైమాక్స్ డిజైన్ చేశారు. విలన్‌కీ, హీరోకీ ఇక్కడ కూడా సంబంధం ఉండదు. అసలు విలన్ పాత్రని ముగించిన తీరు చూస్తే ? దర్శకుడు ఇంతకు మించి ఏం రాసుకోలేకపోయాడా అనిపిస్తుంది. చివరికి సవారీలకు ఓ గుర్తింపు వస్తుంది. దాంతో.. కథ సుఖాంతం అవుతుంది.సినిమా అంతా యాక్షన్ తో నిండిపోయింది. రక్తం ఏరులై పారింది. చంపడంలో ఒక్కోసారి ఒక్కో స్టైల్. ఒక్కో ఫైట్ ఒక్కో పేట్రన్. ఒక ఫైట్ అయితే కాంతారాని గుర్తుకు తెస్తుంది. తలలు, చేతులు తెగిపడుతూనే ఉంటాయి. కొన్ని సీన్లు, షాట్లు.. ఓవర్ ది బోర్డ్ గా కనిపిస్తాయి. చాలా పాత్రల్ని దర్శకుడు సరిగా వాడుకోలేదనిపిస్తుంది. సంపూర్ణేష్ ఈ సినిమా కోసం చాలా కాల్షీట్లు ఇచ్చాడు. దాదాపు సగం సీన్స్ లో ఏదో ఒక చోట కనిపిస్తాడు. కానీ.. పట్టుమని పది డైలాగులు కూడా లేవు. తనికెళ్ల భరణి కూడా అంతే. రాజా రవీంద్రతో ఏదో కొత్త గెటప్ ట్రై చేశారు. అదెందుకో అర్థం కాదు. మోహన్ బాబు ఎంట్రీ భలే ఉంటుంది. ఆయన గెటప్ కూడా బాగా సూటయ్యింది. కానీ చేసిందేమిటి? ఆ పాత్రని ఎలా ముగించాలో కూడా దర్శకుడికి అర్థం కాలేదు. భారతీయుడులో ముసలి కమల్ హాసన్ లా.. నానితో ఓ ఫైట్ చేస్తాడాయన. ఆ మరుసటి మీటింగ్ లోనే హీరో వెళ్లి? విలన్ ని వార్నింగ్ ఇస్తాడు. అక్కడితో మాలిక్ పాత్ర పాతాళంలోకి పడిపోయింది. హీరోయిన్ పాత్ర బీ గ్రేడ్ సినిమాల్లో నటించే పాత్రలా చూపించారు. ఓకే.. పరిస్థితుల్ని అర్థం చేసుకోవొచ్చు. కానీ హీరోయిన్ అమ్మ పాత్రనేంటి అలా డిజైన్ చేశారు? కూతురు బీ గ్రేడ్ సినిమాలు చేస్తానంటే ముందు పరువు పోతుంది.. అందరూ మోహాన ఉమ్మేస్తారు అని సుద్దులు చెప్పి, ఆ తరవాత.. నువ్వు ఇలాంటి సినిమాలే చేయాలి.. నువ్వు సింగిల్ టేక్ ఆర్టిస్టువి.. అనడం ఏమిటి? ఇలా చెప్పుకొంటూ పోతే? చాలా లూప్ హోల్స్ కనిపిస్తాయి ఈ కథలో.దర్శకుడు కొన్ని సింబాలిక్ షాట్లు బాగా తీశాడు. అతని ఆలోచన, ఊహ కొన్నిసార్లు భేష్ అనిపిస్తాయి. అయితే అవి ప్రేక్షకులకు రిజిస్టర్ అవుతున్నాయా, లేదా? అనేది కూడా చూసుకోవాలి కదా. కాకిని చాలాసార్లు మెటాఫర్ గా వాడారు. సమ్మక్క తన కొడుక్కి పెట్టిన పేరేంటన్నది చివరి వరకూ దాచడం కూడా బాగుంది. సమ్మక్క పాత్ర చనిపోయినప్పుడు చేయి.. జడల్ చేతిపై పడుతుంది. అప్పుడు పచ్చ బొట్టుపై కొడుకు అనే మాట మాత్రమే కనిపిస్తుంది. ఈ షాట్ కూడా ఎమోషనల్ గా కనెక్ట్ అవ్వాల్సినదే. ఇలాంటి కొన్ని మెచ్చుతునకలు సినిమాలో ఉన్నాయి. అయితే అవి సరిపోలేదు.నాని మేకొవర్ కి హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. ఫస్ట్ సీన్.నుంచే తాను పాత్రలో ఉన్నాడు. ప్రేక్షకుల్ని కూడా తన వైపు తిప్పుకోవాలని చూశాడు. అసలు ఇలాంటి గెటప్ లో కనిపించడానికి హీరోలు సాహసించరు. దర్శకుడ్ని గుడ్డిగా నమ్మితేనే అడుగు వేస్తారు. నాని అదే చేశాడు. ఫైట్స్ లో కూడా చాలా కష్టపడ్డాడు. అరచి అరచి డైలాగులు చెప్పాడు. ఓ సినిమా కోసం ఓ హీరో ఎంత కష్టపడాలో అంతకంటే ఎక్కువ పడ్డాడు. సుబ్బు పాత్రలో కయాడుకు ఇది కొత్త తరహా రోల్. కాకపోతే పారడైజ్ ప్రపంచానికీ తనకూ సంబంధం ఉండదు. హీరో వల్ల వచ్చిన ఎమోషన్ అది. సో.. ఆ పాత్రతో సింపతైజ్ అవ్వడం కొంచెం కష్టం. మోహన్ బాబు లుక్, గెటప్ బాగున్నాయి. కానీ సరైన స్థాయిలో వాడలేదు. సంపూ పాత్ర గురించి రిలీజ్ కి ముందు చాలా అనుకొన్నారు. కానీ.. అనుకొన్నంతగా ఆ పాత్ర పండలేదు. రాఘవ్ జుయల్ ది ఫిల్లింగ్ పాత్రే. మోహన్ బాబు సైడ్ అయినప్పుడు ఆ బాధ్యత తాను తీసుకొన్నాడు.సాంకేతికంగా చూస్తే ప్రొడక్షన్ డిజైనింగ్ చాలా బాగా కుదిరింది. సెట్స్.. ఆ వాతావరణం సృష్టించడం మామూలు విషయం కాదు. రెండు పాటలు ఊపు తీసుకొచ్చాయి. అసలు ట్రైలర్ లేకపోయినా, సినిమాకు ఇంత హైప్ వచ్చిందంటే కారణం.. అనిరుథ్ ఇచ్చిన పాటలే. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లో ఇంతకు మించి ఆశించిన వాళ్లకు నిరాశే ఎదురైంది. సీన్ తో ఎమోషన్ కనెక్షన్ ప్రేక్షకులకే కాదు.. అనిరుథ్ కీ కుదరలేదనుకొంటా. అందుకే.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలో తానూ ఏం చేయలేకపోయాడు. శ్రీకాంత్ ఓదెల ఛత్రపతి లాంటి కథని, హింస.. రక్తపాతాల్లో ముంచి తీద్దామనుకొన్నాడు. నాని క్యారెక్టర్ ని (చూపించే విధానంలో) కొత్తగా ఆలోచించినా, మిగిలిన విషయాల్లో రెగ్యులర్ బాటే పట్టాడు. మరీ ముఖ్యంగా ఎమోషన్ ని కావల్సిన స్థాయిలో రంగరించలేకపోయాడు.బిరియానీ వండాలంటే.. చాలా దినుసులు కావాలి. బాస్మతీ రైస్, లేత చికెన్, మసాలా దినుసులు, మంచి ఆయిల్? ఇలా? అన్నీ సమకూర్చుకోవాలి. కాకపోతే ఇవి ఉంటేనే బిరియానీ తయారవ్వదు. వంట మాస్టర్ చేతి మహత్తు కూడా చాలా అవసరం. అది లేకపోతే ఎన్ని దినుసులు ఉన్నా వంటలో రుచి ఉండదు. శ్రీకాంత్ ఓదెల ముందు ఇవన్నీ ఉన్నాయి. కానీ.. ఈసారి తన చేయి తిరగలేదు అంతే.

# కేంద్రమంత్రులకు చింతన్ బైఠక్

**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి రెండు రోజుల పాటు అత్యంత కీలకమైన మేధోమథన సదస్సు నిర్వహిస్తోంది. ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయం వేదికగా బుధ, గురువారాలు ఈ భేటీ జరగనుంది. కేబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు అందరూ పాల్గొంటున్నారు. వికసిత్ భారత్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా ఇప్పటివరకు సాధించిన ప్రగతిని సమీక్షించడంతో పాటు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన తదుపరి సంస్కరణలు, పాలనా ప్రాధాన్యతలను ఖరారు చేయడమే ఈ సమావేశం ప్రధాన అజెండా అని కేంద్రం ప్రకటించిందిఈ రెండు రోజుల సమావేశంలో ప్రధానమంత్రి ప్రధానంగా నాలుగు కీలక అంశాలపై మంత్రులకు దిశానిర్దేశం చేస్తున్నారు. పథకాల అమలులో వేగం పెంచడం, మంత్రిత్వ శాఖల మధ్య అంతర్గత సమన్వయం , శాఖాపరమైన అవరోధాలు తొలగించడం , సాధారణ ప్రజలకు జీవన సౌలభ్యాన్ని మరింత మెరుగుపరచడం. అంతేకాకుండా, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్తున్నారనే అంశంపై మంత్రుల కమ్యూనికేషన్ వ్యూహాలు, డిజిటల్, సోషల్ మీడియా, ప్రజా సమస్యల పరిష్కార నివేదికలపై మంత్రుల పనితీరును ప్రధాని సమీక్షించనున్నారు.ఈ చింతన్ శిబిరం కోసం కేంద్ర మంత్రులను నాలుగు ప్రధాన గ్రూపులుగా విభజించారు. పథకాల అమలులో వేగం పెంచడం, మంత్రిత్వ శాఖల మధ్య అంతర్గత సమన్వయం ,



శాఖాపరమైన అవరోధాలు తొలగించడం , సాధారణ ప్రజలకు జీవన సౌలభ్యాన్ని మరింత మెరుగుపరచడం. అంతేకాకుండా, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్తున్నారనే అంశంపై మంత్రుల కమ్యూనికేషన్ వ్యూహాలు, డిజిటల్, సోషల్ మీడియా, ప్రజా సమస్యల పరిష్కార నివేదికలపై మంత్రుల పనితీరును ప్రధాని సమీక్షించనున్నారు.ఈ చింతన్ శిబిరం కోసం కేంద్ర మంత్రులను నాలుగు ప్రధాన గ్రూపులుగా విభజించారు. హర్‌దీప్ సింగ్ పూరి, పీయూష్ గోయల్ వంటి సీనియర్ మంత్రుల నేతృత్వంలోని ఈ బృందాలు.. ప్రభుత్వ సంస్కరణలు, టెక్నాలజీ ఆధారిత పాలన, యువత భాగస్వామ్యంపై ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇస్తున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమం తరహాలోనే వికసిత్ భారత్ ను ఒక ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా ప్రజా ఉద్యమంగా ఎలా మార్చాలనే దానిపై మోదీ ప్రత్యేక దృష్టి సారించారు. దేశంలో మారుతున్న జనాభా తీరుకు అనుగుణంగా సీనియర్ సిటిజన్లను మెంటార్‌షిప్ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం, విశ్వవిద్యాలయాల్లోని యువతను దేశాభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానించడంపై చర్చలు సాగుతున్నాయి.ప్రస్తుత ప్రభుత్వ పదవీకాలం సగానికి సమీపిస్తున్న తరుణంలో ఈ భేటీ జరగడం రాజకీయంగా, పరిపాలనాపరంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. గత ఆగస్టు 15 ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని మోదీ ప్రస్తావించిన నెక్స్ట్ లెవల్ రీఫార్మ్స్‌ను కార్యరూపంలోకి తెచ్చేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో, మంత్రుల పనితీరు, శాఖాపరమైన అవుట్‌పుట్ ఆధారంగా కేంద్ర మంత్రివర్గ విస్తరణ లేదా మార్పుచేర్పులు జరగవచ్చన్న ఊహాగానాలు ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తున్న వేళ సదస్సు హాట్ టాపిక్‌గా మారింది

## ఉప్పల్,రామంతాపూర్ డివిజన్లలోని పలు మండపాల్లో ప్రత్యేక పూజలు చేసిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్24(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గురువారం నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్,ఉప్పల్ డివిజన్లలో పలు గణేష్ మండపాలను సందర్శించి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రామంతాపూర్‌లోని ఇందిరానగర్, రాజేంద్రనగర్,ఆర్టీసీకాలనీ,ఓల్డ్ రామంతా పూర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆయన సందర్శించారు.అలాగే ఉప్పల్‌లోని మహంకాళి యూత్ అసోసియేషన్, మహంకాళి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు పరమేశ్వర్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మండపాల నిర్వాహకులు,భక్తులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణ గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్ చెరువు తాండలో ఉచిత మెగా వైద్య శిబిరం..




**నిజాంపేట,సెప్టెంబర్ 24(సూర్యరేఖ):**మండల పరిధిలోని జెడ్ చెరువు తాండ గ్రామంలో గురువారం మన రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామస్తులకు బీపీ,షుగర్,థైరాయిడ్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాబునాయక్‌తో పాటు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీకాలనీలో మౌలిక వసతులు కల్పించాలి..

**వర్షపు నీరు నిలిచిపోవడంతో కాలనీవాసుల అవస్థలు..**

**సీపీఐ(ఎం)నాయకుల డిమాండ్**



**మరిపెడ,సెప్టెంబర్24 (సూర్యరేఖ)**మరిపెడ మండలం తానంచర్ల గ్రామపం చాయతీ పరిధిలోని ఎస్సీకాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం)నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం)శాఖ కార్యదర్శి పూలేపాక గణేష్ అధ్యక్షతన గురువారం కాలనీలో పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలనీలోని అంతర్గత సీసీ రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించడం,సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు బయటకు వెళ్లడం లేదని పేర్కొన్నారు.దీంతో దోమల బెడద పెరిగి జ్వరం,దగ్గు,చర్మవ్యాధులు వంటి సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో తక్షణమే అంతర్గత సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పోలేపాక మల్సూర్, కొమ్ము వెంకన్న,సీత రేణుక, పోలేపాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం నిల్వకు ప్రైవేట్ ఫంక్షన్ హాల్ పరిశీలన..



**కామారెడ్డి,సెప్టెంబర్24(సూర్యరేఖ)**ఎల్లారెడ్డి డివిజన్‌లోని లింగంపేట మండలంలోని వరి ధాన్యం నిల్వ కోసం గోదాం తాత్కాలిక నిల్వ కేంద్రంగా వినియోగించేందుకు అందుబాటులో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్‌లో అందుబాటులో ఉన్న స్థల విస్తీర్ణం,నేల పరిస్థితి,రహదారి సౌకర్యం,ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్‌కు ఉన్న అవకాశాలు,వెంటిలేషన్ తదితర అంశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.వరి ధాన్యం నిల్వకు ప్రాంగణం ఎంతవరకు అనుకూలంగా ఉంటుందనే విషయంపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ..వరి ధాన్యం సేకరణ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన నిల్వ సామర్థ్యాన్ని ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న ప్రాంగణంలో నిల్వ చేయగల ధాన్యం పరిమాణాన్ని అంచనా వేసి, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.అలాగే కాప్ (కవర్ అండ్ ప్లింత) పద్ధతిలో ధాన్యం నిల్వ చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు.సాంకేతిక,మౌలిక సదుపాయాలు ,నిల్వసామర్థ్యం ,రవాణా సౌకర్యాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర సాధ్యాసాధ్యాల నివేదికను సిద్ధం చేసి తదుపరి చర్యల కోసం సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్,సివిల్ సప్లైస్ అధికారి వెంకటేష్,తహసీల్దార్ సురేష్,ఎంపీడీఓ ప్రవీణ్,ఎంపీవో,ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్,ఏఈ ఇరిగేషన్,ఏఈ ఆర్‌అండ్‌బీ, ఏఈ మిషన్ భగీరథ,డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్, పంచాయతీ కార్యదర్శి,ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావును కలిసిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డినాయక్



**కామారెడ్డి సెప్టెంబర్24(సూర్యరేఖ)** ంంజుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతారావును కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రెడ్డినాయక్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి చర్చించారు ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తున్నట్లు రెడ్డినాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి నాయక్ తో పాటు శ్రీనివాస్ నాయక్ కృష్ణనాయక్ తదితరులు ఎమ్మెల్యే లక్ష్మికాంతారావును కలిశారు.

## జీఓ240 వద్దు..మా భూములు మాకు కావాలి..

**ఉప్పల్ రైతుల పక్షాన గళమెత్తిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** ఉప్పల్ మూసీ పరీవాహక అభివృద్ధి పథకంలో భాగంగా భూముల స్వాధీనానికి ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 240పై ఉప్పల్ నియోజకవర్గ రైతుల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రైతులతో కలిసి మేడ్చల్––మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని గురువారం కలిశారు.ఈ సందర్భంగా రైతులు “మా భూములు మాకు కావాలి..ఎలాంటి పరిహారం వద్దు.. జీఓ 240 వద్దు”అంటూ తమ అభ్యంతరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.రైతుల సమస్యలు, వారి అభిప్రాయాలను కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,రైతుల ప్రయోజనాలను పరిరక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.మూసీ నదికి సుమారు ఒక కిలోమీటర్ పరిధిలోని భూముల స్వాధీనం అంశంపై రైతులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ముఖ్యంగా చిన్నచిన్న కమతాలు కలిగిన రైతులు,ఇప్పటికే నివాస ప్రాంతాలు ఏర్పడిన భూముల యజమానులు,ఖాళీ స్థలాలు కలిగిన రైతుల విషయంలో ప్రభుత్వం అనుసరించనున్న విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని కలెక్టర్‌ను కోరారు.రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని వారి భూముల విషయంలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## ప్రేమ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన కోటిపల్లి వెంకటసాయిప్రసాద్.



**కామారెడ్డి,సెప్టెంబర్24(సూర్యరేఖ)** ఉన్నత విద్యావంతులు,ప్రముఖ వ్యాపారవేత్త,గృహ నిర్మాణ దారులు,విశిష్టమైన రాజకీయ అనుభవం ఉన్న నాయకులు,సమాజ సేవకుడు,ఎదుట వారిని గౌరవించే స్వభావం కలిగిన మంచి మనసున్న మనిషి,భవిష్యత్తులో ఉత్తమ రాజకీయ నాయకులు కాగల వారు,హైదరాబాద్ కూకట్‌పల్లిశాసనసభ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ తరపున పోటీ చేసన అభ్యర్థి ప్రేమ్ కుమార్ జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర చేరికల కమిటీ కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా వారికి సమాజ సేవకుడు,కాపుసంఘం అఖిల భారత చిరంజీవి యువత జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్ శుభాకాంక్షలు తెలుపుతూ...రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## గణేశుని దీవెనలతో ప్రజల కష్టాలు తొలగాలి..

**బిఆర్ఎస్ నాయకులు మందజగన్**



**సికింద్రాబాద్,సెప్టెంబర్24 (సూర్యరేఖ)**గణేశుని దీవెనలతో ప్రజల కష్టాలు తొలగాలని బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి,ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మందజగన్ తెలిపారు.గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని బాలగజాననాంద్ అసోసియేషన్ ఆర్గనైజర్ రాజుయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మందజగన్ మాట్లాడుతూ... విఘ్నేశ్వరుడి కృపతో ప్రజల జీవితాల్లోని కష్టాలు,విఘ్నాలు తొలగి ప్రతి కుటుంబంలో ఆనందం,ప్రశాంతత వెల్లివిరియాలని అన్నారు.గణనాథుని దీవెనలతో ప్రజలందరూ ఐకమత్యంతో,సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, ఒగ్గు శ్రీధర్, చింతకింది సాయి కిరణ్,దివ్య,సోనా, అఖిల్,కార్తిక్,సజిత్,చిన్న రవి,వేణుగోపాల్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమసామల, బిఆర్ఎస్ నాయకులు మందజగన్



**సికింద్రాబాద్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని సౌరాల బస్తీ శ్రీనివాస్ నగర్ బుల్లెట్ వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅ తిథిగా మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమసామల,బిఆర్ఎస్ నాయకులు ,మాజీ వార్డు మెంబర్ మందజగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమశ్యామల మాట్లాడుతూ...గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని,ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ ,వెంకట్, శేఖర్,సమీర్,చిన్న సంజయ్,మహేష్,చింతకింది మల్లేష్,కిషోర్ గౌడ్, ఒగ్గు శ్రీధర్,కర్నాటి ఆనంద్ కుమార్,గబ్బెట రాజు, వల్లపు మురళి,తౌటమ్ సతీష్,తిరుమల రవి, తిరుమల సంతోష్,దిండిగల్ శ్రీకాంత్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర యూత్‌కు రూ.12వేల విరాళం..




**నిజాంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ):**మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాల నిర్వహణకు విఘ్నేశ్వర యూత్ సభ్యులకు తాజా మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్‌రెడ్డి రూ.12వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణనాథుని నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. విఘ్నేశ్వరుని కృప ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల సిద్ధారెడ్డి,నంద్యాల దేవేందర్‌రెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, నంద్యాల అఖిల్‌రెడ్డి,నంద్యాల అభిలాష్‌రెడ్డి,కురుమ గణేష్,శాల సాయికుమార్, గొల్ల అరవింద్,బాజాభాను తదితరులు పాల్గొన్నారు.

## నార్లాపూర్‌లో పోషణ మాసం కార్యక్రమం..




**నిజాంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ):** మండల పరిధిలోని నార్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.'మన ఆరోగ్యం..మన బాధ్యత' అనే ఉద్దేశంతో తల్లులు వివిధ రకాల పోషక విలువలు కలిగిన వంటకాలను స్వయంగా తయారు చేసి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి మాట్లాడుతూ...పిల్లల నుంచి పెద్దల వరకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఆకుకూరలు, కూరగాయలు,పండ్లతో పాటు చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల స్వప్న,వార్డు సభ్యులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ప్లాస్టిక్ బిందెలు తరలింపు..

**నిజాంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ)**



నిజాంపేట పట్టణంలోని ప్రధాన రహదారిపై ఓ చిన్న వాహనంలో భారీగా ప్లాస్టిక్ బకెట్లను తరలించడం చర్చనీయాంశంగా మారింది. వాహనం సామర్థ్యానికి మించి బిందెలను ఎత్తుగా,బయటకు వేలాడే విధంగా లోడ్ చేసి తరలిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనంపై భారీగా లోడ్ ఉండటంతో రోడ్డుపై ప్రయాణించే సమయంలో బకెట్లు జారిపడే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.సంబంధిత అధికారులు ఇలాంటి వాహనాలపై నిఘా ఉంచి, రహదారి భద్రతకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కాద్లూర్‌లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..



**టేక్మల్ ప్రతినిధి,సెప్టెంబర్24 (సూర్యరేఖ)** టేక్మల్: మండల ంలోని కాద్లూర్ గ్రామంలో సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ ఎస్తేర్ సిద్దు పంపిణీ చేశారు.వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధి ఆర్థిక భరోసాగా నిలుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా చింతకింది శిరీషకు రూ.29,000,పోచ మల్లయ్యకు రూ.18,000 ,జాత్రోత్ రోజాకు రూ.60,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను సర్పంచ్ ఎస్తేర్ సిద్దు అందజేశారు. మొత్తం రూ.1.07లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎస్తేర్ సిద్దు మాట్లాడుతూ... అనారోగ్య సమస్యల కారణంగా వైద్య ఖర్చులు భరించలేని పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సహాయనిధి మంజూరుకు సహకరించిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అంజయ్య,శ్రీనివాస ,గ్రామ పెద్దలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హక్కుల కోసం సమరానికి సిద్ధం..






ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

**మందమర్రి,సెప్టెంబర్24(సూర్యరేఖ)** సింగరేణి కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటమే మార్గమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు,వేజ్‌బోర్డు నాయకుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు.గురువారం ఏరియాలోని కేకే-5 గనిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇటీవల యాజమాన్యంతో జరిగిన చర్చల్లో 32డిమాండ్లలో 23అంశాలపై ఒప్పందం సాధించడం కార్మిక పోరాటాల ఫలితమని తెలిపారు.ముఖ్యంగా పెర్క్‌పై ఇన్‌కమ్‌ట్యాక్స్ సమస్యకు పరిష్కారం దిశగా ముందడుగు పడటం ప్రాధాన్యమైన అంశమన్నారు.లాభాల్లో కార్మికుల వాటా,పీఎల్ఆర్ బోనస్,ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి కూడా యాజమాన్యంతో చర్చలు కొనసాగుతు న్నాయని పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల భవిష్యత్‌కు సంబంధించిన12వ వేజ్‌బోర్డు అంశంపై జాతీయ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.కార్మిక హక్కులను పరిరక్షించుకునేం దుకు సంఘాల మధ్య ఐక్యత మరింత బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో కొత్త బొగ్గు గనులు ప్రారంభించడం ద్వారా సంస్థ మనుగడతో పాటు కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. తాడిచెర్ల ఓపెన్‌కాస్ట్,మణుగూరు డీప్‌సైడ్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు సాధించడంలో కార్మిక సంఘాల పోరాటం కీలకమైందని తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, భీమనాదుని సుదర్శన్ తదితరులు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చించిన అంశాలు,పరిష్కరించిన సమస్యలను కార్మికులకు వివరించారు. బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో సోమిశెట్టి రాజేశం,సీవీ రమణ, ప్రేమ్‌లాల్,రాంబాబు,సట్ల కొండయ్య,భగవాన్‌రెడ్డి, హేమచందు,విక్రమ్‌సింగ్,జువాజీ శ్రీనివాస్,కలవల శ్రీనివాస్ తదితర నాయకులు,సేఫ్టీ, మైన్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ..



**కామారెడ్డిసెప్టెంబర్24(సూర్యరేఖ)** బాన్సువాడలోని ఎస్.ఆర్.ఎన్.కె .ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 29,30 తేదీల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, శిక్షణలో చర్చించనున్న అంశాలు,జర్నలిస్టులకు అందించనున్న శిక్షణ వివరాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు,ఛైర్మన్ ఓఎస్డీ రహ్మాన్, మేనేజర్ శైలేష్ రెడ్డి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి శిక్షణ కార్యక్రమానికి ఆహ్వానించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.వై.గిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలు, అవసరాలను కూడా మీడియా అకాడమీ కార్యదర్శి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సెప్టెంబర్ 29,30 తేదీల్లో నిర్వహించే శిక్షణలో సుమారు ఎనిమిది ముఖ్యమైన అంశాలపై నిపుణులతో జర్నలిస్టులకు శిక్షణ అందించనున్నారు.సమాచార హక్కు చట్టం, తప్పొప్పుల పరిశీలన,నేర వార్తల కవరేజ్, వార్తా కథనాల రూపకల్పన,వార్తా సేకరణ, వార్తల ప్రాధాన్యత నిర్ణయం,వాస్తవ నిర్ధారణ,మీడియా చట్టాలు--నైతిక నియమాలు ,జర్నలిజంలో పాటించాల్సిన వృత్తిపరమైన ప్రమాణాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న కంది శ్రవణ్ కుమార్ రెడ్డి





**హబ్సీగూడ,సెప్టెంబర్24(సూర్యరేఖ)** హబ్సీగూడ డివిజన్ గాంధీ గిరిజన బస్తీ (జీజీ కాలనీ)లో శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డికి కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సుమన్ నాయక్, శంకర్ నాయక్,శరత్ నాయక్,గణేష్ నాయక్,గోపికృష్ణ నాయక్ (సోను), వినయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ అహింసా శాంతి మార్గాలు ప్రపంచానికి మార్గదర్శకం..

గాంధీజీ సిద్ధాంతాలను చిన్నారుల్లో నాటాలి..

గాంధీజీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ డా. పరికిపండ్ల అశోక్




**మరిపెడ,సెప్టెంబర్24(సూర్యరేఖ)** ప్రస్తుత యాంత్రిక జీవన పరిస్థితుల్లో గాంధీజీ సిద్ధాంతాల అవసరం ఎంతనా ఉందని గాంధీజీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ డా.పరికిపండ్ల అశోక్ అన్నారు.గాంధీజీ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2నుంచి అక్టోబర్ 2వరకు నిర్వహిస్తున్న గాంధీజీ మాసోత్సవాల్లో భాగంగా గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దైద ఉషారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డా. అశోక్ గాంధీజీ సిద్ధాంతాలు,ఆలోచనా విధానాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గాంధీజీ చూపిన అహింస,శాంతి మార్గాలు ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.భారత స్వాతంత్ర్య సంగ్రామం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు అనేక ప్రజా ఉద్యమాలు అహింసా,శాంతియుత మార్గాల్లో విజయవంతమయ్యాయని తెలిపారు.నేటి సమాజంలో హింస,హత్యలు, ఆత్మహత్యలు వంటి ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో గాంధీజీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.గత 20ఏళ్లుగా గాంధీజీ మాసోత్సవాల ద్వారా విద్యార్థులను మంచి ఆలోచనలు,శాంతి,సామాజిక బాధ్యత వైపు నడిపించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు గాంధీజీ ఆలోచనలు,సిద్ధాంతాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.విజేతలకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా బహుమతులు ,ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ రీసెర్చ్ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ వెంగంటి శుభ,ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ,వివిధ మండలాల అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంపత్‌కు సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ ఈటల రాజేందర్

**చిలుకానగర్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ తన జన్మదిన సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ తెలంగాణ సంపత్‌ను శాలువాతో సత్కరించి,హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ సంపత్‌కు ఆశీర్వాదం అందించిన ఈటల రాజేందర్,ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండునూరేళ్లు జీవించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఉప్పల్‌లో పలు గణేష్ మండపాలను సందర్శించిన రజిత పరమేశ్వర్ రెడ్డి గణనాథుడికి ప్రత్యేక పూజలు.. నిర్వాహకుల ఘన సత్కారం





**ఉప్పల్,సెప్టెంబర్24(సూర్యరేఖ):** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి గురువారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు. శాంతినగర్, గాంధీనగర్,ఓల్డ్ భారత్‌నగర్ ప్రాంతాలతో పాటు ఉప్పల్ మహంకాళి యూత్ అసోసియేషన్, పవనపుత్ర ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆమె సందర్శించి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు రజిత పరమేశ్వర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మండపాల నిర్వాహకులతో,భక్తులతో మాట్లాడి ఉత్సవాల ఏర్పాట్లను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవియాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీరాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్24(సూర్యరేఖ)**లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవియాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీరాగం నాగేందర్ యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## సేవా సంకల్ప్ అభియాన్‌లో విద్యార్థులకు పోటీలు..



**టేక్మల్ ప్రతినిధి,సెప్టెంబర్24(సూర్యరేఖ)**సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జనగామ మల్లారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సూచన మేరకు టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. లేబర్ సెల్ కన్వీనర్ నాయికోటి శ్యామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చిత్రలేఖనంలో విద్యార్థులు వివిధ సామాజిక అంశాలను ప్రతిబింబించేలా చిత్రాలను రూపొందించగా,వ్యాస రచనలో తమ ఆలోచనలను అక్షరరూపంలో వ్యక్తీకరించారు. పోటీల అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. విజేతలకు బహుమతులు అందజేస్తూ నాయికోటి శ్యామయ్య అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, సామాజిక బాధ్యత, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు లేబర్ సెల్ కన్వీనర్ నాయికోటి శామయ్య,ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిరాములు,కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు వడ్డె రాములు,గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు మోహన్, బీజేవైఎం జిల్లా సెక్రెటరీ మదన్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## చిల్కానగర్‌లో మంచినీటి పైప్‌లైన్‌కు నిధులు కేటాయించాలి..

### వాటర్ వర్క్స్ జీఎం సంతోష్‌కు వినతిపత్రం అందజేసిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్





**చిల్కానగర్,సెప్టెంబర్24(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్‌లోని నవోదయ కాలనీలో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి వెంటనే నిధులు కేటాయించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కోరారు. నవోదయ కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న వీధిలో సీవరేజ్ పైప్‌లైన్ పనులు ఇప్పటికే పూర్తయినందున, అదే ప్రాంతంలో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను కూడా చేపట్టాలని కోరుతూ నవోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వాటర్ వర్క్స్ జీఎం సంతోష్‌కు ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...నవోదయ కాలనీలోని కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న వీధిలో సీవరేజ్ పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. స్థానిక ప్రజలకు మంచినీటి సరఫరా సౌకర్యం మెరుగుపడేందుకు వెంటనే వాటర్ పైప్‌లైన్ నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జీఎంను కోరినట్లు చెప్పారు. స్థానిక ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంపై స్పందించిన వాటర్ వర్క్స్ జీఎం సంతోష్, వీలైనంత త్వరగా పైప్‌లైన్ పనులకు సాంక్షన్ మంజూరు చేసి,అవసరమైన నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నవోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బాలేందర్,బాలమల్లేష్, నరేష్,రాజ్ కుమార్,రాధాకృష్ణ,సాయి,బళ్ళు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్ వైర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలి..

### ఐదు నెలలుగా విన్నవిస్తున్నా పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.. సాయిజెన్ శేఖర్



**నాచారం,సెప్టెంబర్24 (సూర్యరేఖ)** నాచారం ప్రధాన రహదారిపై జాన్సన్ గ్రామర్ స్కూల్‌కు వెళ్లే మలుపు వద్ద శ్రీరాఘవేంద్రనగర్ కాలనీలోని కేజేఎన్ రెడ్డి భవనం మొదటి అంత స్తు బాల్కనీకి అత్యంత సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ డిమాండ్ చేశారు. బాల్కనీకి ఆనుకుని ఉన్న విద్యుత్ వైర్లు భవనంలో నివసించే వారితో పాటు రహదారిపై రాకపోకలు సాగించే ప్రజలకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని గత ఐదు నెలలుగా నాచారం ఎలక్ట్రికల్ ఏఈ నాగరాజును పలుమార్లు కలిసి విన్నవించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని సాయిజెన్ శేఖర్ తెలిపారు. విద్యుత్ వైర్లకు షార్ట్‌సర్క్యూట్ జరగకుండా, ప్రమాదవశాత్తు వ్యక్తులు వాటిని తాకకుండా సేఫ్టీ పైపులు ఏర్పాటు చేయాలని,అవసరమైతే వైర్లను సురక్షిత దూరానికి మార్చేందుకు యాంగిల్స్, సపోర్టింగ్‌లు ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరినట్లు చెప్పారు. అయితే ప్రతిసారి "కాంట్రాక్టర్‌ను పంపిస్తాం..త్వరలో పనులు చేయిస్తాం"అంటూ హామీలు ఇస్తున్నారే తప్ప సమస్యను పరిష్కరించలేదని ఆయన పేర్కొన్నారు. ఒక దశలో కాంట్రాక్టర్ ఫోన్ నంబర్ కూడా ఇచ్చారని,త్వరలో పనులు పూర్తిచేస్తామని చెప్పినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. "ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు.. ప్రమాదం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశాన్ని నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం ఎంతవరకు సమంజసం?"అని సాయిజెన్ శేఖర్ ప్రశ్నించారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ సమస్యపై మరోసారి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేసి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను వెంటనే పరిశీలించి, అవసరమైన సేఫ్టీ పైపులు,సపోర్టులు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఏఈ నాగరాజును కోరారు. ఈ కార్యక్రమంలో విట్టల్ యాదవ్,కట్ట బుచ్చన్నగౌడ్,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీహెచ్ కాలనీలో అన్నదానం..మాండే మార్కెట్‌లో వినాయక నిమజ్జనంలో ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)



**బీరప్పగడ్డ,సెప్టెంబర్24(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని ఎస్‌బీహెచ్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అనంతరం మాండే మార్కెట్‌లో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఇర్షాద్ ఖాన్ పాల్గొని భక్తులు,మండపాల నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ...వినాయక చవితి పండుగ ప్రజలందరినీ ఐక్యంగా నిలిపే ఆధ్యాత్మిక, సామాజిక వేడుక అని అన్నారు. కాలనీ ప్రజలు,యువత, మహిళలు,మండపాల కమిటీ సభ్యులు సమష్టిగా కార్యక్రమాలను విజయవంతం చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మల సందీప్ భూషణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా.అట్ల అంజయ్య, గడ్డం రోహిత్,మన్నింగ్,విష్ణు,పవన్,రాజశేఖర్, లక్ష్మణ్, రాజేష్,సాయి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన అన్ని మండపాల నిర్వాహకులు, భక్తులు,బీరప్పగడ్డ డివిజన్ ప్రజలకు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రత్యేక అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.

## గోపాల్‌రావుపేట చిన్నారులకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాంలాల్ అభినందనలు..

### డీజేలు,బ్యాండ్ మేళాలకు దూరంగా... ఆదర్శంగా వినాయక నిమజ్జనం.. పోలీసుల సూచనలు పాటించిన గోపాల్‌రావుపేట చిన్నారులు..



**మరిపెడ,సెప్టెంబర్24(సూర్యరేఖ)**డీజేలు,బ్యాండ్ మేళాలకు దూరంగా భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించిన గోపాల్‌రావుపేట చిన్నారులను కాంగ్రెస్ పార్టీ మరిపెడ పట్టణ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్ అభినందించారు. పోలీసుల సూచనలు పాటిస్తూ ఎలాంటి హంగూ ఆర్భాటాలకు తావివ్వకుండా నిమజ్జనం నిర్వహించడం అభినందనీయమన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని నాలుగో వార్డు గోపాల్‌రావుపేటలో చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహించగా,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా చింత తారకేశ్వర్,చింత కార్తీక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డూ వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో లడ్డూను చింత తారకేశ్వర్,చింత కార్తీక్ దక్కించుకున్నారు. మరిపెడ సీఐ పవన్‌కుమార్,ఎస్సై గండ్రాతి సతీష్ సూచనల మేరకు డీజేలు,బ్యాండ్ మేళాలకు దూరంగా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. భక్తి,సంప్రదాయాలకు ప్రాధాన్యత నిస్తూ చిన్నారులు ఆదర్శంగా నిలిచారని రాంలాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినాయక కమిటీ సభ్యులు భాషిపంగు అనిల్,చింత తారకేశ్వర్,చింత కార్తీక్,కత్రోజ్ శీను,కత్రోజ్ యశ్వంత్, నందగిరి సాయిరాంలను రాంలాల్ అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంధసిరి అంబరీష,మెంచు అశోక్ కుమార్, గుండగాని వెంకన్న,భాషిపంగు శ్యామ్,జనార్ధన్,నవీన్, చరణ్,విష్ణు, నందగిరి మురళి,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణకు రోటరీ క్లబ్ సేవలు..





**మేడ్చల్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణలో భాగంగా రోటరీ క్లబ్ కొంపల్లి--మేడ్చల్ ఆధ్వర్యంలో కిష్టాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 35 మంది గర్భిణులు,బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు.పోషకాహార కిట్లలో వేయించిన శనగలు,పెసరపప్పు ,వేరుశనగలు,రాగిపిండి,బెల్లం, ఖర్జూరం,నువ్వులు తదితర పోషక పదార్థాలను అందించారు.అలాగే 3నుంచి 5సంవత్సరాల వయస్సు గల 20మంది చిన్నారులకు ప్రోటీన్ బార్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గైనకాలజిస్టులు డా.వేముల శ్రీనిత, డా. పూజ ఆధ్వర్యంలో 30నిమిషాల పాటు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, రక్తహీనత నివారణ, సురక్షిత గర్భధారణ,తల్లిపాల ప్రాముఖ్యత, ఆరు నెలల అనంతరం చిన్నారులకు అదనపు ఆహారం అందించడం,ప్రమాద సంకేతాలు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు వాసుదేవరావు, కార్యదర్శి షైలేష్ సింగ్,కోశాధికారి సూరుష్‌తో పాటు సభ్యులు డా.పీవీవీఎస్ఎన్ రాజు,జానెట్,జ్యోతిరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి పాల్గొన్నారు.

## ఘనంగా భద్రారెడ్డి జన్మదిన వేడుకలు..

**ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు,బిస్కెట్ల పంపిణీ**





**మేడ్చల్,సెప్టెంబర్24 (సూర్యరేఖ)** మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్,బీఆర్ఎస్ యువ నాయకుడు చామకూర భద్రారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో భద్రారెడ్డిని కలిసి కేక్ కట్ చేయించి, శాలువా,గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూడూరు--కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు, బిస్కెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుడుం గణేష్ మాట్లాడుతూ...భద్రారెడ్డి సేవాభావంతో ముందుకు సాగుతున్న నాయకుడని అన్నారు.పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడంతో పాటు,బీఆర్ఎస్ యువ నాయకుడిగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుమార్,సాయిగౌడ్,కాశి,శ్యామ్, నరసింహ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీ పై దృష్టి పెట్టండి..

**జనసేన నేత మామిడి సాయిలు..**






**ఎల్లారెడ్డి,సెప్టెంబర్24(సూర్యరేఖ)** జిల్లాలో పలు ప్రైవేటు ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ లేకుండానే ఆసుపత్రులు నడిపిస్తున్నారని జనసేన పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు మామిడి సాయిలు పేర్కొన్నారు.అనుమతులు పొందేటప్పుడు సేఫ్టీపత్రాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు. ఫైర్ సేఫ్టీ లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఫైర్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి ఫైర్ సేఫ్టీ లేని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని మామిడి సాయిలు పేర్కొన్నారు.జిల్లాలో పలు ఆసుపత్రిలో సేఫ్టీ ప్రమాణాలు లేవని ఆయన అన్నారు.కొన్ని ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ పరికరాలు ఉన్న వాటిలో లిక్విడ్ లేకుండానే ఖాళీ సిలిండర్ దర్శనమిస్తున్నాయని ఆయన అన్నారు.జిల్లాలో ప్రవేటు ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంటే ఫైర్ ఇంజన్లు లోపలికి పోయే అవకాశం లేకుండా ఆసుపత్రులను ఇష్టానుసారంగా నిర్మాణం చేపట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే జిల్లా కేంద్రంలో.స్క్రాప్ దుకాణలు ఇష్టానుసారంగా ఇళ్ల మధ్యలో పెట్టి సేఫ్టీ లేకుండానే వ్యాపారం కొనసాగిస్తున్నారని అధికారులు వెంటనే స్పందించి వాటిని కాళీ చేయించి ప్రమాదాలు జరగకముందే జాగ్రత్త తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను కోరారు.

## ఉప్పల్ రింగ్ రోడ్డులో 25న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్వాగత వేదిక..

**నిమజ్జనానికి తరలివచ్చే గణనాథులకు ఘన స్వాగతం..**

**మధ్యాహ్నం ఒంటిగంట నుంచి స్వాగత కార్యక్రమాలు..**

**ఉప్పల్ శాఖ కన్వీనర్ ఆకుల రాకేష్**




**ఉప్పల్,సెప్టెంబర్24(సూర్యరేఖ)**47వ సామూహిక గణేష్ నిమజ్జన ఉత్సవాలను పురస్కరించుకుని ఉప్పల్ రింగ్ రోడ్డులో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల25న ప్రత్యేక స్వాగత వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు ఉప్పల్ శాఖ కన్వీనర్ ఆకుల రాకేష్ తెలిపారు.గత పన్నెండు రోజులుగా అంగరంగ వైభవంగా పూజలందుకున్న గణనాథులను నిమజ్జనానికి తరలించే సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈనెల 25న మధ్యాహ్నం ఒంటిగంట నుంచి నిమజ్జనానికి తరలివచ్చే గణేష్ విగ్రహాలకు ఉప్పల్ రింగ్ రోడ్డులోని స్వాగత వేదిక వద్ద ఘనంగా స్వాగతం పలుకుతామని ఆకుల రాకేష్ తెలిపారు.గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చే పవిత్ర ఘట్టంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భక్తులు, మండప నిర్వాహకులు శాంతియుతంగా, సమన్వయంతో వ్యవహరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.నిమజ్జనానికి తరలివచ్చే మండప నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖను సంప్రదించాలని ఆకుల రాకేష్ సూచించారు.గత పన్నెండు రోజులుగా భక్తుల పూజలు, విశేష కార్యక్రమాలతో కొలువుదీరిన విఘ్నేశ్వరుడికి ఘనమైన వీడ్కోలు పలికే ఈ పవిత్ర సందర్భంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలు, ఐక్యత, ఆనందోత్సాహాలతో పాల్గొని గణేష్ నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# రూ.7వేలకు గణేష్ లడ్డూ వేలం..

**లడ్డూను దక్కించుకున్న గట్టికొప్పుల శ్రీనివాస్‌రెడ్డి..**

**బాల్ని ధర్మారంలో భక్తిశ్రద్ధలతో కొనసాగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు..**





**మరిపెడ,సెప్టెంబర్24(సూర్యరేఖ)** మరిపెడ మండలం బాల్ని ధర్మారం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. గ్రామంలోని యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు,భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా గురువారం గణేష్ లడ్డూ వేలంపాటను ఘనంగా నిర్వహించారు.గ్రామ యువత, భక్తుల సమక్షంలో నిర్వహించిన లడ్డూ వేలంపాటలో పలువురు ఆసక్తిగా పాల్గొన్నారు.ఉత్సాహంగా సాగిన వేలంపాటలో గట్టికొప్పుల శ్రీనివాస్‌రెడ్డి రూ.7 వేలకు గణేష్ లడ్డూను దక్కించుకున్నారు.అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డూను శ్రీనివాస్‌రెడ్డి దంపతులకు అందజేసి అభినందనలు తెలిపారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులంతా ఐక్యంగా నిర్వహిస్తూ,భక్తి భావాన్ని చాటుకుంటున్నారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ప్రతి రోజు మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.లడ్డూ వేలంపాటలో పాల్గొని గణేష్ లడ్డూను దక్కించుకున్న శ్రీనివాస్‌రెడ్డి దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,యువకులు,గ్రామ పెద్దలు,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ...

**కామారెడ్డి జిల్లా శాఖ ఎన్నికలకు 31నామినేషన్లు.**



**కామారెడ్డి,సెప్టెంబర్24(సూర్యరేఖ)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించారు .మొత్తం15మేనేజింగ్ కమిటీ సభ్యుల పదవులకు 31నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల ఉపఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్,ఎన్నికల అధికారి పి.రామమోహన్ అధికారులు తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 25న ఉదయం 10:00గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే సెప్టెంబర్ 26న ఉదయం 10:00గంటల నుంచి మధ్యాహ్నం1:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు.ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం సందర్శన..

**అశోక యువజన సంఘం**



**సికింద్రాబాద్,సెప్టెంబర్24 (సూర్యరేఖ)**సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని అశోక యువజన సంఘం, టకారా బస్తీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి యూత్ డైనమిక్ లీడర్ కిరణ్ గౌడ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములవాడ మహాత్మాచారి, బెన్నీ భాయ్,మర్రుపల్లి రవి,అజ్గర్ అలీ,జియోద్దీన్, గౌస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ఐక్యమత్యంతో జరుపుకోవాలని,ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆ గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# మందమర్రికి అభివృద్ధి వరాల జల్లు





**50పడకల ఆసుపత్రి..ఇందిరమ్మ ఇళ్లు..**

**కొత్త ఓసీపీపై మంత్రి వివేక్ కీలక ప్రకటనలు**

**మందమర్రి,సెప్టెంబర్24(సూర్యరేఖ)**మందమర్రి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర కార్మిక,ఉపాధి,గనుల శాఖమంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సింగరేణి వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో మార్కెట్‌లో ప్రతిష్ఠించిన మహాగణనాథుడి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం నిర్వహించిన ఉద్వాసన పూజ,నిమజ్జన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ అభివృద్ధికి సంబంధించి పలు కీలక ప్రకటనలు చేశారు.

**50పడకల ఆసుపత్రికి శ్రీకారం..**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మందమర్రి పీహెచ్‌సీని 50పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు మంత్రి వివేక్ వెల్లడించారు. సింగరేణి సంస్థ భాగస్వామ్యంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమన్నారు.

**పేదలకు ఇందిరమ్మ ఇళ్లు..**

ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు సింగరేణి ఆధీనంలోని ప్రభుత్వ భూముల్లో 20నుంచి 25ఎకరాలను సేకరించే అంశంపై సింగరేణి సీఎండీ,జిల్లా కలెక్టర్‌తో చర్చించినట్లు మంత్రి తెలిపారు.అర్హులైన పేదలకు నివాస స్థలాలు,ఇళ్లు అందించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

**ఓసీపీకి ఫారెస్ట్ క్లియరెన్స్..**

మందమర్రి ప్రాంతంలో కొత్త బొగ్గు గని ఏర్పాటుకు ఫారెస్ట్ క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఓసీపీ-1కు డీఎఫ్ఓ క్లియరెన్స్ త్వరలోనే వచ్చే అవకాశం ఉందని,అనంతరం గని పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.దీనివల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

**జీవో 76పై కేబినెట్ సబ్‌కమిటీలో చర్చ..**

జీవో నంబర్ 76పై కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించి అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు అందేలా నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.పట్టణంలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు,అమృత్ వాటర్ స్కీమ్ పనులు వేగంగా సాగుతున్నాయని,డిసెంబర్ నాటికి పలు పనులు పూర్తిచేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**అమృత్ ద్వారా ఇంటింటికీ తాగునీరు..**

అమృత్ పథకం కింద సుమారు రూ.100కోట్లతో ఇంటింటికీ నల్లాల ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించే పనులు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ ప్రతినిధులు తెలిపారు.రాబోయే నాలుగైదు నెలల్లో ఈ ప్రాజెక్టు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు, హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో పాటు బతుకమ్మ ఘాట్ల అభివృద్ధికి కూడా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

**యువతకు విదేశీ ఉద్యోగాలపై దృష్టి..**

స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విదేశాల్లో ఉద్యోగాలు పొందేలా టామ్‌కామ్ ద్వారా ఉచిత విదేశీ భాషా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.జర్మన్ భాషలో ఏ2 స్థాయి పూర్తి చేసిన అభ్యర్థులు బీ2 స్థాయికి చేరుకుని విదేశాల్లో ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నాయని,అర్హతలను బట్టి రూ.25 లక్షల వరకు వార్షిక వేతనాలు లభించే అవకాశముందని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతల విమర్శలు..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల విషయంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రజాధనం వృథా అయిందని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన ఆర్థిక వ్యవహారాలపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**వినాయకుడి వేలంలో రికార్డు..**

గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో ఐతే షాలిని రూ.లక్షకు లడ్డూను దక్కించుకున్నారు.అలాగే స్వామివారి మెడలో అలంకరించిన కరెన్సీ నోట్ల దండను ఏడుకొల్ల పవన్ కుమార్ రూ.16,016కు వేలంలో దక్కించుకున్నారు.

**ప్రేమ్‌సాగర్‌రావు వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి..**

తన మంత్రి పదవిని ఉద్దేశించి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు చేసిన వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. గడ్డం వెంకటస్వామి (కాక)కుటుంబం ఈ ప్రాంతంలో ఉన్నప్పటి నుంచే కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు ఉందని, గత నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఇందుకు నిదర్శనమని అన్నారు.

**భక్తి పారవశ్యంతో గణనాథుడికి ఘన వీడ్కోలు.. శోభాయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్న పట్టణ ప్రజలు**

పది రోజుల పాటు భక్తుల పూజలందుకున్న సింగరేణి వరసిద్ధి వినాయక మండలి గణనాథుడికి మందమర్రి పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా వీడ్కోలు పలికారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని గురువారం నిర్వహించిన నిమజ్జన శోభాయాత్ర పట్టణంలో సందడి నింపింది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గణనాథుడిని ప్రతిష్ఠించి నిర్వహించిన శోభాయాత్రలో యువత, మహిళలు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పుల మోతలు,నృత్యాలు,కోలాటాలతో భక్తులు ఉత్సాహంగా సందడి చేశారు.'గణపతి బప్పా మోరియా', 'జై జై గణేశా' నినాదాలతో ప్రధాన వీధులు మార్మోగాయి. పలుచోట్ల భక్తులు స్వామివారికి హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు, కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తెలంగాణ సంస్కృతికి వేదికగా వివేకవర్ధిని వాలంటీర్లు..

**బోనాల నృత్యంతో ఆకట్టుకున్న యువత.. ఎన్ఎస్ఎస్ స్వర్ణోత్సవాల్లో ప్రత్యేక గుర్తింపు**

**మంచిర్యాల,సెప్టెంబర్24(సూర్యరేఖ)** సేవా కార్యక్రమాలతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పడంలోనూ తాము ముందుంటామని వివేకవర్ధిని డిగ్రీ,పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిరూపించారు.కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన జాతీయ సేవాపథకం స్వర్ణోత్సవ వేడుకల్లో వాలంటీర్లు ప్రదర్శించిన తెలంగాణ సంప్రదాయ బోనాల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గత ఏడాది రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొన్న వాలంటీర్లకు స్వర్ణోత్సవ వేడుకల్లో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మంచిర్యాల వివేకవర్ధిని కళాశాల వాలంటీర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.బోనాల పండుగ పాటకు సంప్రదాయబద్ధంగా ప్రదర్శించిన నృత్యంతో తెలంగాణ పల్లె సంస్కృతి,పండుగల వైభవాన్ని ఆవిష్కరించారు. వాలంటీర్ల ప్రదర్శనను కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కే. ప్రతాప్‌రెడ్డి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం అభినందించారుయువతలో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు స్థానిక సంస్కృతి,కళలను ప్రోత్సహించడంలో ఎన్ఎస్ఎస్ వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు.




**మంచిర్యాలకు మరో గౌరవం**

ఎన్ఎస్ఎస్‌లో విశిష్ట సేవలందించినందుకు 2017--18 సంవత్సరానికి రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతగా ఎంపికైన మంచిర్యాల జిల్లా కన్వీనర్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ కు ఈ సందర్భంగా అవార్డును అందజేశారు. ఒకే వేదికపై వాలంటీర్ల సాంస్కృతిక ప్రతిభతో పాటు జిల్లా స్థాయి ఎన్ఎస్ఎస్ సేవలకు గుర్తింపు లభించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ మాజీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జ్యోతి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, వివేకవర్ధిని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాస్, కరెస్పాండెంట్ చంద్రమోహన్ గౌడ్, ప్రోగ్రామ్ అధికారి షరీనా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పోశెట్టి పోరాట స్ఫూర్తిని చాటే నివాళి గీతం ఆవిష్కరణ..




**బెల్లంపల్లి,సెప్టెంబరు24(సూర్యరేఖ)** ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ సాయుధ పోరాట వీరుడు పోతుగంటి పోశెట్టి 45వ వర్ధంతి సందర్భంగా ఆయన నివాళి గీతాన్ని గురువారం సీపీఐ పట్టణ కార్యాలయంలో కుమారుడు పోతుగంటి అశోక్ ఆవిష్కరించారు.తొలుత పోశెట్టి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ... బెల్లంపల్లిలో కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాది వేయడంలో పోశెట్టి కీలక పాత్ర పోషించారని తెలిపారు.పార్టీని బెల్లంపల్లికి తీసుకురావడంతో పాటు నాయకులు,కార్యకర్తలను తీర్చిదిద్ది పార్టీ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు.ఆసిఫాబాద్ సమితికి మూడుసార్లు ఉపాధ్యక్షుడిగా, ఒకసారి అధ్యక్షుడిగా,చాకేపల్లికి వరుసగా నాలుగుసార్లు ఏకగ్రీవ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించారని గుర్తుచేశారు.పోశెట్టి పోరాట జీవితం ,ప్రజాసేవ, కమ్యూనిస్టు ఉద్యమానికి చేసిన కృషిని భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో నివాళి గీతాన్ని రూపొందించినట్లు గీత రచయిత, పోశెట్టి మనవడు పోతుగంటి భరత్ రుషి తెలిపారు. ఆయన పోరాట స్ఫూర్తి, ప్రజాసేవ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో మిట్టపల్లి వెంకటస్వామి,ఆడెపు రాజమౌళి, బొల్లం తిలక్ అంబేద్కర్,కొండు బానేష్, గుండా చంద్రమాణిక్యం ,అక్కేపల్లి బాపు,దాసరి తిరుపతిగౌడ్,బొంకురి రామచందర్,స్వామిదాస్, ఇనుముల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రాలో సర్పంచ్ కుటుంబాన్ని వరించిన గణేష్ లడ్డూ..



**మందమర్రి,సెప్టెంబర్24(సూర్యరేఖ)** మండలంలోని పొన్నారం గ్రామంలో భక్త గణేష్ మండలి ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడి లడ్డూకు నిర్వహించిన లక్కీడ్రాలో వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సెగ్యం వెంకటేష్ కుటుంబం విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించి లడ్డూ అందజేశారు.దీంతో సర్పంచ్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డూ లక్కీడ్రాను చేపట్టారు.డ్రాలో సర్పంచ్ సెగ్యం వెంకటేష్ కుటుంబానికి లడ్డూ దక్కింది.ఈ సందర్భంగా మండలి సభ్యులు విజేత కుటుంబానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పొన్నారం సర్పంచ్ పెంచాల మధు,కమిటీ సభ్యులు పెంచాల రాజలింగు,పెంచాల రాజు,సంకె శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్,ఈద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ మృతి...



**శివంపేట,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేట మాజీ ఎంపీటీసీ-2ధనావత్ సోని గురువారం అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది.2014-2019 సంవత్సరం వరకు శివంపేట ఎంపీటీసీ-2గా పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే.మృతురాలు ధనావత్ సోని స్వగ్రామం మండల పరిధిలోని తాళ్లపల్లి గిరిజన తండా వాసి,మాజీ ఎంపీటీసీ-2 స్వర్గీయ ధనావత్ సోనీ మరణ వార్త తెలియగానే మండలానికి చెందిన పలుగురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా శివంపేట మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్,జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,తాళ్లపల్లి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గేమ్ సింగ్ తదితరులు సంతాపం ప్రకటించారు.

## రాజేంద్రనగర్‌లో దారుణ హత్య

**స్నేహితుడిని కత్తులతో పొడిచి చంపిన ఇద్దరు**

**డ్రగ్స్ వ్యవహారమే హత్యకు కారణమా?**








**రాజేంద్రనగర్,సెప్టెంబర్24(సూర్యరేఖ):**రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణ హత్య చోటుచేసుకుంది.ఉప్పరపల్లిలోని హ్యాపీ హోమ్స్‌లో నివాసం ఉంటున్న వసీం అనే యువకుడిని అతని స్నేహితులే కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల ప్రాథమిక విచారణలో హత్యకు సంబంధించి పలు విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.మృతుడు వసీంతో పాటు నిందితులపై గతంలో మాదకద్రవ్యాల కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.వీరంతా కలిసి మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై గతంలో కేసులు నమోదైనట్లు సమాచారం.అయితే తాము మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడుతున్న విషయాన్ని వసీం పోలీసులకు తెలియజేస్తున్నాడనే అనుమానంతో నిందితులు అతనిపై కక్ష పెంచుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నట్లు సమాచారం.ఈ క్రమంలో బుధవారం రాత్రి స్నేహితుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.మాటమాట పెరగడంతో ఇద్దరు నిందితులు వసీంపై కత్తులతో దాడి చేసినట్లు సమాచారం.తీవ్రంగా గాయపడిన వసీం అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుని హత్యకు దారితీసిన పూర్తి కారణాలను వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి రావాల్సి ఉంది.

## షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైన లలిత గణేష్ కిరాణాశీ షాప్..

**సుమారు రూ.20లక్షల ఆస్తి నష్టం..**






**శివ్వంపేట,సెప్టెంబర్24 ం(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో గురువారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.మండల కేంద్రానికి చెందిన కంటాల హనుమంతు గుప్తా నిర్వహిస్తున్న కిరాణా దుకాణం పూర్తిగా దగ్ధమైంది.స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రోజూ మాదిరిగానే రాత్రి దుకాణం మూసివేసి వ్యాపారి ఇంటికి వెళ్లాడు.గురువారం తెల్లవారుజామున 4గంటల సమయంలో దుకాణంలో ఉన్న ఫ్రిజ్ ఒక్కసారిగా పేలిపోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.దుకాణంలో ఉన్న నూనె డబ్బాలు,కిరాణా సరుకులు,ప్లాస్టిక్ వస్తువులు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. దుకాణం నుండి దట్టమైన పొగలు, మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే దుకాణ యజమానికి, అగ్నిమాపక సిబ్బందికి,పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దాదాపు గంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఈ ప్రమాదంలో దుకాణంలోని కిరాణా సరుకులు,ఫ్రిజ్,ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయింది.ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు రూ. 20లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చని బాధిత వ్యాపారి తెలిపారు. అదృష్టవశాత్తు తెల్లవారుజామున కావడంతో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణ నష్టం తప్పింది. సంఘటనా స్థలాన్ని శివ్వంపేట పోలీసులు పరిశీలించారు.షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్రవ్యాప్తంగా కరెంట్ కోతలు ఎందుకు.?



**నారాయణపేట,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల చదువులకు ఆటంకం ఉద్యోగులు, వర్క్ ప్రమ్ హోమ్ చేసేవారికీ ఇబ్బందులు వ్యాపారస్తులకు నష్టం రైతులకు సాగునీటి కష్టాలు నారాయణపేట జిల్లాలో పలు ప్రాంతల్లో గంటల తరబడి ముందస్తు సమాచా రం లేకుండా విద్యుత్ అంతరయాలపై ప్రజలు పిర్యాదులు చేస్తున్నారు ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయడం ప్రభుత్వ బాధ్యత.కరెంట్ కోతలకు కారణమేంటి? ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ ఎందుకు నిలివేస్తున్నారు.ప్రజల సమస్యలకు ప్రభుత్వం ఎప్పుడు పరిష్కారం చూపుతుంది,నారాయణపేట జిల్లా బీజేపీ నాయకుడు తోటకండి అశోక్ కుమార్

## కాటేదాన్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం..

**భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన తోకల శ్రీనివాస్‌రెడ్డి**







**రాజేంద్రనగర్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** కాటేదన్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సన్నాయి,వాయిధ్యాలతో వినాయక విగ్రహాన్ని ఘనంగా ఊరేగించారు.భక్తులు,బీజేపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఊరేగింపును నిర్వహించారు.అనంతరం పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి బీజేపీ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి కొలనులో వినాయక విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.విఘ్నాలను తొలగించే వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా ప్రతి కుటుంబంలో సుఖశాంతులు ,ఆయురారోగ్యాలు,సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఐకమత్యంతో,సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని కోరారు.కాటేదన్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు.ప్రజల సంక్షేమం,ప్రాంత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భక్తి,సేవాభావంతో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు నెలకొనాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ నిమజ్జన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బీజేపీ శ్రేణులు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గణపతి బప్పా మోరియా,మంగళమూర్తి మోరియా అంటూ నినాదాలు చేస్తూ భక్తులు ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణనాథ..నమోస్తుతే

## అట్టహాసంగా అన్నప్రసాద వితరణ





**మెదక్ జిల్లా,పాపన్నపేట,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** మండల కేంద్రం పాపన్నపేటలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి.పాత పోస్టాఫీస్ సమీపంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన మండపంలో కొలువుదీరిన గణనాథుడికి అర్చకులు దిగంబర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురువారం దాత శ్రీరాం సురేష్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అలాగే చిన్నారులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.అనంతరం ఎల్ఈడీ తెరపై 'ఇరుముడి' సినిమాను ప్రదర్శించారు.వినాయకుడి ఉత్సవాలను పురస్కరించుకుని హనుమాన్ యూత్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఉత్సవాల్లో భక్తులు పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో జ్వాలా న్యూస్ మీడియా సీఈఓ సీహెచ్. శివకుమార్తో పాటు హనుమాన్ యూత్ సభ్యులు శ్రీకాంత్, దుర్గేష్,యాదగిరి, అంబాజీ,శివగౌడ్, నవీన్, శ్రీను,దశరథ్,కృష్ణ,బేతయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీజే వాహనం సీజ్..ఒకరిపై కేసు నమోదు

**నిబంధనలు ఉల్లంఘించి అధిక శబ్దంతో డీజే నిర్వహణ**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,సెప్టెంబర్24(సూర్యరేఖ):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గ్రామంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో గణేష్ నిమజ్జనం సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి అధిక శబ్దంతో డీజే నిర్వహిస్తున్న వాహనాన్ని పోలీసులు సీజ్ చేసి,డీజే యజమానిపై కేసు నమోదు చేశారు.ఈ ఘటన సెప్టెంబర్23న బుధవారం రాత్రి చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన ముల్కల్ల సంజీవ్(26) టాటా ఏస్ ట్రాలీ వాహనంలో డీజే సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకుని అధిక శబ్దంతో నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ప్రభుత్వ నిబంధనలు,సంబంధిత అధికారుల సూచనల మేరకు డీజేలకు అనుమతి లేనప్పటికీ అధిక శబ్దంతో డీజే నిర్వహిస్తూ ప్రజల ప్రశాంతతకు,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు.దీంతో టాటా ఏస్ వాహనం నంబర్ ఏపీ 01డబ్ల్యూ 2860ను డీజే సౌండ్ సిస్టమ్‌తో సహా సీజ్ చేశారు.అనంతరం డీజే యజమాని ముల్కల్ల సంజీవ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జన్నారం ఎస్ఐ ఉదయ్‌కిరణ్ తెలిపారు.నిమజ్జనం, ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అధిక శబ్దంతో డీజేలు నిర్వహిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ప్రజల ప్రశాంతత,శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు.

## సేవా సంకల్ప్ అభియాన్‌లో విద్యార్థులకు పోటీలు..



**టేక్మల్ ప్రతినిధి,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జనగామ మల్లారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సూచన మేరకు టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. లేబర్ సెల్ కన్వీనర్ నాయికోటి శ్యామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చిత్రలేఖనంలో విద్యార్థులు వివిధ సామాజిక అంశాలను ప్రతిబింబించేలా చిత్రాలను రూపొందించగా,వ్యాస రచనలో తమ ఆలోచనలను అక్షరరూపం లో వ్యక్తీకరించారు.పోటీల అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. విజేతలకు బహుమతులు అందజేస్తూ నాయికోటి శ్యామయ్య అభినందిం చారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, సామాజిక బాధ్యత, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు లేబర్ సెల్ కన్వీనర్ నాయికోటి శామయ్య,ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిరాములు,కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు వడ్డె రాములు,గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు మోహన్, బీజేవైఎం జిల్లా సెక్రెటరీ మదన్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# టకారా బస్తీలో ఘనంగా గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు

ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆకాంక్ష



**సికింద్రాబాద్,సెప్టెంబర్24(సూర్యరేఖ):** సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని టకారా బస్తీలో అశోక యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు,యువజన సంఘాల ప్రతినిధులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.విఘ్నాలను తొలగించే గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు,శాంతి,సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు.ప్రజలంతా ఐకమత్యంతో,భక్తిశ్రద్ధలతో పండుగ వేడుకలను నిర్వహించాలని కోరారు.యువత ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గణేష్ మండపాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం అభినందనీయ మని తెలిపారు.పండుగల ద్వారా ప్రజల మధ్య సోదరభావం,ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం,ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఎస్.కిషోర్‌గౌడ్,టి.కిరణ్‌గౌడ్,టి.రమేశ్వర్‌గౌడ్,టి.త్రినేత్రగౌడ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములవాడ మహాత్మాచారి,బెన్నీభాయ్,మర్రిపల్లి రవి ,రాజేష్,అజ్గర్‌అలీ,జియావుద్దీన్,గౌస్‌భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు,కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు

ఖమ్మం జాతీయ మహాసభల్లో భవిష్యత్ పోరాట కార్యాచరణ

**రామకృష్ణాపూర్,సెప్టెంబర్24(సూర్యరేఖ):** రైతులు,వ్యవసాయ కార్మికులు ,పేదలు, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ సెక్రటేరియట్ సభ్యులు డి.బ్రహ్మానందం అన్నారు.అఖిల భారత రైతు కూలీ సంఘం నాలుగో జాతీయ మహాసభలు ఈ నెల 28,29,30 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న నేపథ్యంలో రామకృష్ణాపూర్‌లో మహాసభల కరపత్రాలను సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు గురువారం విడుదల చేశారు.ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కార్మికులు,గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,పంట ఉత్పత్తి వ్యయంపై 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధర నిర్ణయిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించి రైతులకు పంటల విక్రయాల్లో రక్షణ కల్పించాలని కోరారు.రైతు రుణమాఫీని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు పంట రుణాలు,ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని అన్నారు.పంటల బీమా పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు.నిరుపేద కుటుంబాలకు అందుతున్న 35 కిలోల బియ్యం విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ రంగంలో రాష్ట్రాల హక్కులను పరిరక్షించాలని,స్మార్ట్ మీటర్లు,ముందస్తు చార్జీల వంటి విధానాల వల్ల రైతులు,సామాన్య విద్యుత్ వినియోగదారులపై అదనపు ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగించాలని,వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసే చర్యలను అడ్డుకోవాలని అన్నారు.విద్యుత్ రంగ ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.రైతులు,వ్యవసాయ కార్మికులు,పేదలు,కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని బ్రహ్మానందం పిలుపునిచ్చారు.ఖమ్మంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం నాలుగో జాతీయ మహాసభలకు రామకృష్ణాపూర్ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కోల్‌బెల్ట్ సెక్రటరీ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఇఫ్ట్ జిల్లా నాయకులు గజ్జి మల్లేష్‌తో పాటు వెంకటేష్,నరసయ్య,మల్లయ్య,అప్పారావు, నాగరాజు,రంజిత్,శంకర్, లక్ష్మి,మల్లమ్మ,సారమ్మ తదితరులు పాల్గొన్నారు.




# గణపయ్య ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

బీఆర్ఎస్ నాయకులు మంద జగన్



**సికింద్రాబాద్,సెప్టెంబర్24(సూర్యరేఖ):** గణపయ్య ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని బీఆర్ఎస్ నాయకులు,మాజీ వార్డు సభ్యులు,సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు,సికింద్రాబాద్ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సెల్ అధ్యక్షులు మంద జగన్ ఆకాంక్షించారు.గణేష్ ఉత్సవాల్లో భాగంగా అంబర్‌నగర్‌లో ఆదిత్య ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ప్రజలను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషా లతో ,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ప్రజల మధ్య ఐక్యత,సోదరభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అంబర్‌నగర్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని,ప్రజలకు మెరుగైన వసతులు అందాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.యువత భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని,ప్రజలందరూ కలిసికట్టుగా పండుగ వేడుకల్లో పాల్గొని ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చింతికింది ఎల్లేష్,బలసింహ, బబ్లూ,నరసింహ ,శ్రీనివాస్,కృష్ణ, అభినవ్‌సింహ ,ఓంకార్,రుద్రసింహ,చిన్నూ,కనయ,ఒగ్గు శ్రీధర్,చింతికింది సాయికిరణ్, గపేట రాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అదిల్‌పేట్‌లో గణపతి శోభాయాత్ర

కోలాటాలు..నృత్యాలు..నినాదాలతో మార్మోగిన గ్రామం



**మందమర్రి,సెప్టెంబర్24(సూర్యరేఖ):** మందమర్రి మండలంలోని అదిల్‌పేట్ గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం గణనాథుడి శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.గణపతి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల పూజల అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా భక్తులు గణపతి బప్పా మోరియా నినాదాలతో సందడి చేశారు.యువత, చిన్నారులు ,మహిళలు ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొనగా, కోలాటాలు, నృత్యాలు, భక్తిగీతాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.శోభాయాత్రను తిలకించేందుకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.భక్తుల జయజయధ్వానాల మధ్య సాగిన శోభాయాత్ర ఆద్యంతం ఆకట్టుకుంది.గ్రామ సర్పంచ్ నెండుగూరి పున్నం,ఉత్సవ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.శోభాయాత్ర సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో భక్తుల సందడి నెలకొంది.యువత,మహిళలు ,చిన్నారులు సంప్రదాయ నృత్యాలు,కోలాటాలతో ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగియడంతో నిర్వాహకులు,గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# సీతారామ కన్సల్టెన్సీ సెంటర్ ప్రారంభించిన చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్‌రెడ్డి

**మరిపెడ,సెప్టెంబర్24(సూర్యరేఖ)**మరిపెడ పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా శ్రీరామాలయం కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీతారామ కన్సల్టెన్సీ అండ్ కమ్యూనికేషన్ సర్వీసెస్ ఇంటర్నెట్ సెంటర్‌ను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు శ్రీపాల్‌రెడ్డి ప్రారంభించారు.పల్లె మధు,సైదులు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వాహకులకు చైర్‌పర్సన్ శుభాకాంక్షలు తెలిపారు.పట్టణ ప్రజలకు అవసరమైన ఇంటర్నెట్,కన్సల్టెన్సీ, కమ్యూనికేషన్ సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు .ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.ప్రజలకు అవసరమైన సేవలను వేగంగా,పారదర్శకంగా అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టేకుల యాదగిరిరెడ్డి,గంట్ల రంగారెడ్డి,ఉల్లి శ్రీనివాసరావు,బోనగిరి సత్యనారాయణ, బూరుగు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఈనెల 25న నిర్వహించనున్న వినాయక నిమజ్జనాలకు పత్తి కుంట వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలి..

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ పత్తి కుంటలో ఈ నెల25న గణేష్ నిమజ్జనం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.శుక్రవారం అనంత చతుర్దశి చివరి రోజు సందర్భంగా వినాయక నిమజ్జనాలు ఎక్కువ సంఖ్యలో జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఏర్పాట్లను గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఈ నరేందర్ గౌడ్,రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి,బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్,ఏఈ నరసింహ మూర్తిలు పాల్గొన్నారు.

# శ్రీగురు పీఠంలో ప్రత్యేక పూజలు..

గురు పీఠం వ్యవస్థాపకులు జన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్

**శివంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ)**శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో గల గురుపీఠంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది .ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్,మాజీవార్డు సభ్యులు పోచ గౌడ్,గొల్ల బిక్షపతి,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# వ్యక్తిపై దాడి..ఆరుగురిపై కేసు నమోదు

కారులో వచ్చి దాడికి పాల్పడిన నిందితులు..కారు,బైకులు,ఇనుప రాడ్లు స్వాధీనం



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,సెప్టెం బర్24 (సూర్యరేఖ):** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో వెలగనూరు గ్రామానికి చెందిన పరసనేని అనిల్‌పై ఆరుగురు వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది.గణేష్ నిమజ్జనం సందర్భంగా పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు అనిల్ తన స్నేహితులు అక్కల వినయ్,కోట విష్ణువర్ధన్‌తో కలిసి లక్షెట్టిపేటకు వచ్చాడు.బస్టాండ్ సమీపంలో పూజా సామగ్రి కొనుగోలు చేసి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన బండ సురేష్,చందనగిరి నవీన్,చందనగిరి నరేష్,పెట్టాం సాయి,బండి అజయ్‌తో పాటు మరో వ్యక్తి కారులో అక్కడికి వచ్చి ముగ్గురిపై దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనలో గాయపడిన పరసనేని అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు లక్షెట్టిపేట ఎస్ఐ గోపతి సురేష్ తెలిపారు.పోలీసుల విచారణలో దాడికి సంబంధించి పలు విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.బండ సురేష్ అక్రమ బియ్యం రవాణా,అక్రమ కలప రవాణాకు పాల్పడుతున్న సమయంలో అధికారులకు పట్టుబడటంతో తనపై సమాచారం ఇచ్చింది అనిలేననే అనుమానంతో అతనిపై కక్ష పెంచుకున్నట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు.అనిల్‌ను హత్య చేయాలనే ఉద్దేశంతో దాడికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు ఎస్ఐ తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి బండ సురేష్‌తో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.నిందితుల నుంచి ఒక కారు,రెండు ద్విచక్రవాహనాలు,ఇనుప రాడ్లు,కొన్ని లాఠీలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.ఇదిలా ఉండగా బండ సురేష్ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతూ పలువురిపై దాడులు,బెదిరింపులకు పాల్పడుతున్నట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ ఆరోపణలపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# దళితులకు న్యాయం చేయాలి

## రుద్రదేవ్ యూత్ వినాయక మండపం వద్ద ఘనంగా అన్నదానం

పెద్దకోళ్ల లింగం ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ





**శివ్వంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ):** శివ్వంపేట మండల కేంద్రంలో రుద్రదేవ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద 11వ రోజు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురువారం అర్చకులు భద్రయ్య ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక అభిషేకం,అర్చనలు నిర్వహించారు.భక్తులకు మేలు జరగాలని,గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద దాత పెద్దకోళ్ల లింగం ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.సాయంత్రం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో మండపానికి తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.అన్నదానం కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.యువత ఐకమత్యంతో ముందుకు వచ్చి పూజా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చందు,వరుణ్,వేణు,వర్ధన్,యోగేందర్,వజ్జ మణికంఠ,ముద్దగళ్ల మనోహర్, నందివర్ధన్,సాత్విక్,నవీన్,ఫణీంద్ర, శ్యామ్,నిఖిల్,అఖిల్,పెద్దకోళ్ల విక్రం,క్యాసాని రవి,వజ్జ హనుమంతు,స్థానికులు పుల్లయ్యగారి రాజు,వజ్జ నర్సింలు,క్యాసాని బాలేష్,కములయ్యగారి దశరథ,గౌడిగూడెం ఆంజనేయులు,గుమ్మడిదల నాని,గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా త్రినేత్ర గౌడ్ జన్మదిన వేడుకలు

యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న త్రినేత్ర గౌడ్‌కు నాయకుల శుభాకాంక్షలు



**సికింద్రాబాద్,సెప్టెంబర్24(సూర్యరేఖ):** సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్ తనయుడు,యూత్ డైనమిక్ లీడర్ త్రినేత్ర గౌడ్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి త్రినేత్ర గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల సందర్భంగా కార్యకర్తలు,అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టి.కిరణ్ గౌడ్,వేములవాడ మహాత్మాచారి,బెన్నీ భాయ్,మర్రిపల్లి రవి,రాజేష్,అజ్గర్ గౌడ్‌ను అభినందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతతో కలిసి సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వ లక్షణాలను త్రినేత్ర గౌడ్ ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు.యువత సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.జన్మదినం సందర్భంగా త్రినేత్ర గౌడ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన భవిష్యత్తు మరింత విజయవంతంగా సాగాలని కోరుకున్నారు.ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ యువతకు మరింత చేరువ కావాలని,సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు.ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతూ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

## స్పీకర్ చాటున దాక్కోవచ్చని భావించిన రాహుల్, రేవంత్‌లకు ఇది "సుప్రీం చెంపపెట్టు"

-మొదటిపేజీ తరువాయి

దొంగిలించి, స్పీకర్ చాటున దాక్కోవచ్చని రాహుల్, రేవంత్ భావించారు. స్పీకర్ కార్యాలయాన్ని అడ్డుపెట్టుకుని ఫిరాయింపులను ప్రోత్సహించే వారి ప్రయత్నాలను ఈ తీర్పు బట్టబయలు చేసింది" అని కేటీఆర్ ఆరోపించారు. త్వరలో ఖైరతాబాద్‌లో జరగనున్న ఉప ఎన్నికల్లో ప్రజలు మూడేళ్ల ద్రోహానికి, హామీల ఉల్లంఘనకు తగిన తీర్పు ఇస్తారని ఆయన వ్యాఖ్యానించారు. "ఒక వికెట్ పడింది.. త్వరలో మరిన్ని పడతాయి" అని హెచ్చరిస్తూ, తన పోస్ట్ చివరలో "మార్క్ మై వర్డ్స్, ఎమ్మెల్యే చోర్ ఏరాహుల్‌గాంధీ" అని ఘాటుగా విమర్శించారు.

కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిపై హరీశ్ రావు ఫైర్

సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు కూడా స్వాగతించారు. "రాజ్యాంగాన్ని కాపాడతాం" అని చెప్పే కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి ఇది చెంపపెట్టు అని అన్నారు. "పదేపదే 'సంవిధాన్ బచావో' అని నినదించే రాహుల్ గాంధీకి ఇప్పుడు అసలైన పరీక్ష ఎదురైంది. ఆయనకు నిజంగా రాజ్యాంగంపై నమ్మకం ఉంటే, కాంగ్రెస్‌లో చేరిన మిగతా ఎమ్మెల్యేలందరితో వెంటనే రాజీనామా చేయించి, తిరిగి ప్రజా తీర్పు కోరాలి" అని డిమాండ్ చేశారు.

## ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేసిన హనుమంతరావు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్24(సూర్యరేఖ):** దళితులు,గిరిజనులు,బీసీలు,పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం,అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ కార్యకర్త హనుమంతరావు డిమాండ్ చేశారు.ఈ మేరకు ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించిన ఫిర్యాదు పత్రాన్ని శేరిలింగంపల్లి ఎంఆర్ఓ,తహసీల్దార్‌కు అందజేశారు.ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దాడులు,భూ వివాదాలు,భూ సమస్యల విషయంలో బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదయ్యే కేసులను ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం మరింత సీరియస్‌గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పేదలు,దళితుల భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని ఆయన పేర్కొన్నారు.భూ వివాదాలు,భూ కబ్జాలకు సంబంధించిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి బాధితుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.దళితుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రకటించే పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని,ఎస్సీ రుణాలు,అభివృద్ధి కార్యక్రమాలు,ఉపాధి అవకాశాలను అర్హులైన వారికి అందించాలని కోరారు.విద్యారంగంలో పేదలు,ఎస్సీ,ఎస్టీలు,బీసీలు,బహుజన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని,కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలని అన్నారు.వైద్య ఖర్చులు భరించలేక అనేక కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని,ప్రతి ఒక్కరికీ అందుబాటులో నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని,ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,నేరాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం త్వరితగతిన చర్యలు తీసుకునేలా వ్యవస్థను బలోపేతం



చేయాలని కోరారు.వరదలు,ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని,పంట నష్టపరిహారం అందించాలని అన్నారు.వృద్ధులు,వితంతువులకు సామాజిక భద్రత కల్పించే విధంగా పెన్షన్లు అందించాలని,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు పాత పెన్షన్ విధానంపై ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ప్రైవేటీకరణను తగ్గించి ప్రజా రంగ సంస్థలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో ఎఫ్ఐఆర్ నంబర్ 1381/2024 కింద ఎస్సీ,ఎస్టీ చట్టం కేసు నమోదైనప్పటికీ ఆశించిన స్థాయిలో చర్యలు జరగలేదని,ఈ కేసుపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని హనుమంతరావు కోరారు.ప్రజలు న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా రెవెన్యూ,పోలీసు,న్యాయ,వైద్య తదితర అన్ని వ్యవస్థలు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చెరువుల్లో అక్రమ తవ్వకాలను అరికట్టాలి..

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఈఈ,తహసీల్దార్‌కు వినతి..






**మరిపెడ,సెప్టెంబర్24(సూర్యరేఖ)** చెరువులు,కుంటల్లో బావుల పేరుతో జరుగుతున్న అక్రమ తవ్వకాలను అరికట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వీరారం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దుస్సా నాగరాజు డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖ ఈఈ లక్ష్మణరావు,మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణికి వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ...వీరారం గ్రామ రెవెన్యూ పరిధిలో వీరసముద్రం,కలిమికుంట,జమ్మిచెరువు, జువ్వికుంట, దంటకుంట,వాయిలకుంట తదితర చెరువులు,కుంటలు ఉన్నాయని తెలిపారు.కొందరు చెరువులు,కుంటల్లో అక్రమంగా బావులు తవ్వడంతో పాటు మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. జేసీబీలు, పొక్లెయినర్లతో పెద్ద గుంతలు తవ్వడం వల్ల చెరువులు,కుంటలు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.చెరువులు, కుంటలే తమ జీవనాధారమని,వాటిలో చేపల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న ముదిరాజ్ కుటుంబాలకు అక్రమ తవ్వకాల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.చెరువుల స్వరూపం దెబ్బతినడంతో భవిష్యత్తులో చేపల పెంపకంతో పాటు నీటి నిల్వలు కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందన్నారు.అధికారులు తక్షణమే స్పందించి చెరువులు,కుంటల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాలను అరికట్టాలని కోరారు.ఆయా చెరువులు,కుంటల హద్దులను స్పష్టంగా గుర్తించి,వాటిని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుస్సా నర్సయ్య,ముదిరాజ్ సంఘం నాయకులు భయ్యా మన్సూర్,దుస్సా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ భూములపై రిజిస్ట్రేషన్లకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయగా, అవి తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. సాంకేతిక కారణాలు లేదా రెవెన్యూ వర్గీకరణల వల్ల 22ఏ జాబితాలో చేరినప్పటికీ, చట్టబద్ధమైన ప్రణాళికా సంస్థల నుంచి అనుమతులు ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయంతో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన ఆస్తుల యజమానులు ఇకపై నేరుగా తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా, ఇతరులకు బదిలీ చేసేందుకు కూడా మార్గం సుగమమైంది. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లోని అనేక హౌసింగ్ కాలనీల నివాసితులకు ఈ నిర్ణయం పెద్ద ఉపశమనం కలిగించనుంది.

## ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని కాపాడిన అత్తాపూర్ పోలీసులు..

సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణాలు కాపాడిన సిబ్బంది..




**రాజేంద్రనగర్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** ఆత్మహత్యకు యత్నించిన ఓ యువకుడిని అత్తాపూర్ పోలీసులు సకాలంలో స్పందించి కాపాడారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సెప్టెంబర్24న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ సీతయ్యకు ఓ వ్యక్తి ఫోన్ చేసి తన స్నేహితుడు భాను ప్రకాశ్ ఆత్మహత్య చేసుకుంటానని తనతో చెప్పాడని సమాచారం ఇచ్చాడు.అయితే ఆ సమయంలో భాను ప్రకాశ్ అందుబాటులో లేకపోవడంతో అతని స్నేహితుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు.విషయం తెలుసుకున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య అప్రమత్తమై సిబ్బంది అజ్మత్ అలీ,అహ్మద్‌లకు సమాచారం అందించారు.వెంటనే వారు భాను ప్రకాశ్ పంపిన ప్రదేశ వివరాల ఆధారంగా అక్కడికి చేరుకున్నారు.పోలీసులు అక్కడికి వెళ్లే సమయానికి భాను ప్రకాశ్ ఆత్మహత్యకు యత్నిస్తున్నట్లు గుర్తించి వెంటనే అడ్డుకుని అతని ప్రాణాలను కాపాడారు.అనంతరం అతడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు.ఇన్‌స్పెక్టర్ సీతయ్య భాను ప్రకాశ్‌కు కౌన్సెలింగ్ ఇచ్చి ధైర్యం కల్పించారు.అనంతరం అతడిని కుటుంబ సభ్యులకు అప్పగించారు.సమయస్ఫూర్తితో స్పందించి యువకుడి ప్రాణాలను కాపాడిన అత్తాపూర్ పోలీసులు అభినందనలు అందుకుంటున్నారు.

## మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్‌లపై పరువునష్టం పిటిషన్లను కోర్టు స్వీకరించింది

-మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం దారుణమని అన్నారు. సభా హక్కుల ఉల్లంఘన నోటీసులను కూడా స్పీకర్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు వెలువరించిన ఆదేశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటివని అభివర్ణించారు. లోక్‌సభలో రాజ్యాంగ సంరక్షకుడిగా మాట్లాడే రాహుల్ గాంధీ, తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో తక్షణమే రాజీనామాలు చేయించాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను కాపాడేందుకు స్పీకర్ ప్రయత్నించారని, అయితే పార్టీ మారిన ఎమ్మెల్యేలందరికీ సుప్రీంకోర్టు తీర్పుతో అనర్హత వేటు తప్పదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఫిరాయింపు నేతలు రాజీనామాలు చేసి ప్రజా తీర్పును కోరాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేగా దానం అనర్హుడే

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించింది. అటు సుప్రీంకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఒక పార్టీ నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికైన వ్యక్తి మరో పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేయకూడదని రాజ్యాంగపరమైన నిషేధమేమీ లేదని సుప్రీంలో దాఖలు చేసిన పిటిషన్‌లో దానం నాగేందర్ పేర్కొన్నారు. దానిని ప్రాతిపదికగా తీసుకొని తెలంగాణ హైకోర్టు తనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు. గతంలో ఈ విధంగా వేరే పార్టీ నుంచి పోటీ చేశారన్న కారణంతో బిహార్ రాష్ట్రానికి చెందిన మహాచంద్రప్రసాద్ అనే వ్యక్తిని సుప్రీంకోర్టు అనర్హుడిగా ప్రకటించిందన్న ఏకైక కారణాన్ని ప్రాతిపదికగా తీసుకొని శాసన సభాపతి ఆదేశాలను హైకోర్టు కొట్టేయడం పొరపాటు అని పేర్కొన్నారు. ఈ పిటిషన్?పై విచారించిన సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పును సమర్థించింది.

# బిజినెస్

## ఫార్మా రంగంలో రెండంకెల వృద్ధి




**న్యూఢిల్లీ :** దేశీయ ఫార్మా రంగం భారీ వృద్ధిని నమోదు చేసుకుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఫార్మా సంస్థల ఆదాయంలో వృద్ధి 11 శాతం నుంచి 13 శాతం మధ్యలో ఉండనున్నట్టు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనావేస్తున్నది. కిందటేడాది సింగిల్ డిజిట్ 8 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న ఫార్మా రంగం..ఈసారి రెండంకెల వృద్ధికి చేరుకోనున్నదని తెలిపింది. ప్రధానంగా ఎగుమతులు పుంజుకోవడంతోపాటు దేశీయంగా డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని విశ్లేషించింది. అయితే, ముడి సరుకులు, ఇంధన, రవాణా ఖర్చులు పెరుగడం వల్ల నిర్వహణ లాభాల మార్జిన్లు 150-200 బేసిస్ పాయింట్లు తగ్గి 21-21.5 శాతానికి పరిమితం కావచ్చునని అంచనావేస్తున్నది. దీంతో అధిక ఆదాయ వృద్ధి పూర్తిగా నికర లాభాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు కూడా మెండుగావున్నాయని పేర్కొంది. కంపెనీల లాభాల మార్జిన్లపై ఒత్తిడి ఉన్నప్పటికీ, బలమైన నగదు ఉత్పత్తి, ద్రవ్య లభ్యత, పటిష్టమైన బ్యాలెన్స్ షీట్ల కారణంగా ఈ రంగం రుణ పరపతి స్థాయిలు దృఢంగానే ఉంటాయని అంచనావేస్తున్నది. అత్యధికంగా అమెరికాకు ఎగుమతి అవుతున్న దేశీయ ఔషధ ఎగుమతుల్లో 83 శాతం ఫార్ములేషన్ వాటా ఉన్నది.

## పీఎంఎస్ రూల్స్ సరళతరం

### ఐపీవోల్లో పోర్ట్‌ఫోలియో మేనేజర్ల పెట్టుబడులకు సెబీ అనుమతి




**ముంబై :** మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్) విధానం సమగ్ర పునర్వ్యవస్థీకరణకు సై అన్నది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (పోర్ట్‌ఫోలియో మేనేజర్లు) రెగ్యులేషన్స్ 2026కు గురువారం సెబీ బోర్డు ఆమోదం తెలిపింది. ప్రస్తుతమున్న 2020 రెగ్యులేషన్స్ స్థానంలో అమల్లోకి వస్తున్న ఈ మార్పులతో పీఎంఎస్ క్లెయింట్లకు పెట్టుబడి అవకాశాలు పెరుగనున్నాయి. అంతేగాక అనవసరమైన నిబంధనలు తొలగిపోనున్నాయి. ఈ క్రమంలోనే ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ల (ఐపీవో)లో, ప్రైమరీ మార్కెట్ డెట్ ఇష్యూల్లో పెట్టుబడులకు పోర్ట్‌ఫోలియో మేనేజర్లకు మార్గం సుగమమైంది. విస్తృత శ్రేణి విదేశీ సెక్యూరిటీలకూ లైన్ క్లియరైంది. ఇదిలావుంటే ఫిజికల్లీ సెటిల్డ్ నాన్-అగ్రికల్చరల్ కమోడిటీ డెరివేటివ్ కాంట్రాక్ట్స్‌లో పాల్గొనడానికి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ)ను అనుమతించాలని సెబీ నిర్ణయించింది.

# పండుగ ఖర్చులు అప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: పండుగ ఖర్చులు అమాంతం పెరిగిపోతున్నాయి. ప్రస్తుత సంవత్సరంలో పండుగ సీజన్‌లో భారతీయులు తమ ఖర్చులు పెంచుకోవడానికి ఆసక్తి చూపేవారి సంఖ్య చాలా తక్కువ మంది ఉన్నట్టు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇన్‌మొబి అడ్వైర్టైజింగ్ తాజాగా విడుదల చేసన తన సర్వేలో ఈ పండుగ సీజన్‌లో రూ.50 వేలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టాలనుకునే వారు భారీగా పెరిగారు. ఇదే సమయంలో రూ.10 వేల స్థాయిలో ఖర్చు పెట్టేవారిలో పెద్ద వృద్ధి నమోదుకాలేదు. మొత్తంమీద ఈ పండుగ సీజన్‌లో తమ ఖర్చులు పెంచుకునేవారు మాత్రం తగ్గుముఖం పట్టడం విశేషం. దేశవ్యాప్తంగా ఆగస్టు 7 నుంచి 11 వరకు 1,110 మంది పురుషులు, స్త్రీల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా సర్వే సంస్థ ఈ నివేదికను రూపొందించింది. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 22 శాతం మంది రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు, రూ.50 వేలకు పైగా ఖర్చు చేద్దామనుకునే వారు 15 శాతం చొప్పున అధికమయ్యారు. సుమారు 60 శాతం మంది వినియోగదారులు పండుగలకు ఒక నెల ముందుగానే కొనుగోళ్లు చేయడానికి ప్రణాళికలు వేసుకుంటుండగా..29 శాతం మంది మాత్రం కేవలం వారం రోజుల ముందు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. 77 శాతం మందిదేశీయ వినియోగదారులు తమ పండుగ షాపింగ్



బడ్జెట్‌ను పెంచుకుంటున్నారు. ఐదుగురిలో ముగ్గురు పెట్టే ఖర్చు రూ.10 వేల కంటే అధికంగా ఖర్చుచేయాలని చూస్తున్నారు.

# పెరుగుతున్న ముడిచమురు ధరల ఎఫెక్ట్..
# భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్‌లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ్టి (గురువారం) ట్రేడింగ్‌లో భారీ నష్టాలను చవిచూశాయి. పెరుగుతున్న ముడిచమురు ధరలు (జతీబంవ నాఅశ్రీ్రాతీఅఎవ), ప్రపంచ మార్కెట్లలో అమ్మకాల ప్రభావంతో ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకునేందుకు వెనుకంజవేశారు. దాంతో బ్యాంకింగ్, ఆర్థికరంగ షేర్లలో భారీగా అమ్మకాలు జరిగాయి. సెన్సెక్స్ (ూవఅంవఞ) 1,247.71 పాయింట్లు నష్టపోయి 73,580.54 వద్ద ముగిసింది. నిఫ్టీ (చీఱటఎ) 383.70 పాయింట్లు కోల్పోయి 23,063.10 వద్ద స్థిరపడింది. అయితే ఈ మార్కెట్ పతనం ప్రధాన షేర్లకు మాత్రమే పరిమితం కాలేదు. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 2.25 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.53 శాతం నష్టపోయాయి. నిఫ్టీలో మూడు షేర్లు మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు భారీగా పడిపోయి ఒత్తిడి పెంచాయి. బ్యాంకింగ్, ఆర్థికరంగ షేర్లపై అమ్మకాల ప్రభావం ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కూడా భారీగా నష్టపోయాయి. పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్, అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి ఈ రంగంపై ఇన్వెస్టర్ల ఆందోళనను పెంచాయి.



మీడియా, ఫార్మా సూచీలు కూడా నష్టాల్లో ముగిసినా మిగతా రంగాలతో పోలిస్తే నష్టం తక్కువగా ఉంది. నిఫ్టీ 23,000 స్థాయిని నిలబెట్టుకోలేకపోతే 22,900-22,800 వరకు పడిపోయే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. 23,200 స్థాయి తక్షణ నిరోధంగా ఉంటుందని పేర్కొన్నారు. ముడిచమురు ధరలు, ప్రపంచ బాండ్ మార్కెట్ పరిణామాలపై ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారని నిపుణులు అన్నారు.

# హసరంగ మళ్లీ దూరం..
# వన్డే సిరీస్‌లో శ్రీలంక నిలబడేనా..!

ఇంగ్లండ్ పర్యటనలో తేలిపోతున్న శ్రీలంకు మరో షాక్. అసలే.. టీ20 సిరీస్‌లో వైట్‌వాష్‌కు లోనైన బాధ నుంచి తేరుకోకముందే.. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ వనిందు హసరంగ వన్డేలకు దూరమయ్యాడు. మూడు వన్డేల సిరీస్‌కు ముందే కారణంగా ఈ సీనియర్ ఆల్‌రౌండర్ స్వదేశానికి రానున్నాడు. ఈ విషయాన్ని గురువారం లంక క్రికెట్ వెల్లడించింది.
శ్రీలంక స్పిన్ అస్త్రంగా పేరొందిన వనిందు హసరంగ మరో ద్వైపాక్షిక సిరీస్‌కు దూరమయ్యాడు. ఇటీవల కాలంలో తరచూ గాయాలతో జట్టుకు దూరమవుతున్న ఈ మిస్టరీ బౌలర్ .. ఈసారి కూడా రిహాబిలిటేషన్‌లో ఉండనున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో తొలి వన్డేకు ముందు నెట్స్‌లో హసరంగ ఇబ్బందిపడడమే అందుకు కారణం. బౌలింగ్ చేస్తుండగా.. వెన్ను కింది భాగంలో నొప్పి మొదలైంది. దాంతో అతడు తొలి వన్డే ఆడలేదు. అనంతరం పరీక్షలు నిర్వహించగా.. వైద్యులు విశ్రాంతి సూచించారు. దాంతో.. వన్డే సిరీస్ మొత్తం హసరంగ అందుబాటులో ఉండడని లంక క్రికెట్ తెలిపింది.
మూడేళ్ల క్రితం వన్డే వరల్డ్‌కప్‌లో గాయపడిన హసరంగ.. అప్పటి నుంచి ఆడింది కొన్ని మ్యాచ్‌లే. ప్రపంచకప్ లీగ్ దశ ఐర్లాండ్‌పై మూడు వికెట్లతో మెరిసిన హసరంగ.. గాయంతో టోర్నీ నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్‌తో




లీడ్స్‌లో జరుగుతున్న తొలి వన్డేలో కెప్టెన్ కుశాల్ మెండిస్(121) శతకంతో.. లంక 6 వికెట్ల నష్టానికి 321 పరుగులు చేసింది.

# వెస్టిండీస్ కెప్టెన్ ప్రపంచ రికార్డు

విధ్వంసకర సెంచరీతో చెలరేగింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన మాథ్యూస్.. జింబాబ్వే బౌలర్లను ఉతికారేసింది. కేవలం 15 బంతుల్లో 26 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 182 పరుగులు చేసి తృటిలో డబుల్ సెంచరీని చేజార్చుకుంది. ఫలితంగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. అనంతరం ఈ భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 43.3 ఓవర్లలో 200 పరుగులకు ఆలౌటైంది. దీంతో 99 పరుగుల తేడాతో విండీస్ ఘన విజయం సాధించింది. జింబాబ్వే బ్యాటర్లలో మోడెస్టర్ ముపాచిక్వా టాప్ స్కోరర్‌గా నిలవగా.. విండీస్ బౌలర్లలో ఆలియా అల్లెన్ మూడు, అశ్మిని మునిసార్, ఫ్లెచర్ తలా రెండు వికెట్లు పడగొట్టింది. ఇక ఈ మ్యాచ్‌లో భారీ సెంచరీతో చెలరేగిన మాథ్యూస్ పలు రికార్డులను తన పేరిట లిఖించుకుంది. వెస్టిండీస్ మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు బ్యాటర్‌గా ఆమె చరిత్రకెక్కింది. ఇంతకుముందు ఈ దిగ్గజ ఆల్‌రౌండర్ స్టెఫానీ టేలర్ (171) పేరిట ఉండేది. తాజా




ఇన్నింగ్స్‌తో ఆ రికార్డును హేలీ మాథ్యూస్ అధిగమించింది. అదేవిధంగా వన్డేల్లో ఒకే క్యాలెండర్ ఈయర్‌లో రెండుసార్లు 150కి పైగా పరుగులు సాధించిన తొలి మహిళా క్రికెటర్‌గా హేలీ మాథ్యూస్ నిలిచారు. ఇదే ఏడాది మేలో ఐర్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో కూడా మాథ్యూస్ 159 పరుగులు పరుగులు చేసింది. ఇక ఓవరాల్‌గా మహిళా వన్డే క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్లు నమోదు చేసిన జాబితాలో మాథ్యూస్ ఐదో స్థానంలో నిలిచింది. ఈ లిస్ట్‌లో అమేలియా కేర్ (న్యూజిలాండ్)-232 అగ్రస్థానంలో ఉంది.

# స్పోర్ట్స్

## ఆసీస్ లక్ష్యం 363



**పుదుచ్చేరి :** భారత్, ఆస్ట్రేలియా-ఏ జట్ల మధ్య జరుగుతున్న అనధికారిక తొలి టెస్టులో భారత-ఏ జట్టు ప్రత్యర్థి ఎదుట 363 పరుగుల భారీ లక్ష్యాన్ని నిలిపింది. తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల ఆధిక్యాన్ని దక్కించుకున్న భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 199కే ఆలౌట్ అయింది. కెప్టెన్ దేవ్‌దత్ పడిక్కల్ (59), కుశాగ్ర (46 నాటౌట్) ఆదుకున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌కు వచ్చిన ఆస్ట్రేలియా-ఏ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది.

## తొలి వన్డేలో సఫారీల గెలుపు



**డర్బన్ :** దక్షిణాఫ్రికా పర్యటనను ఆస్ట్రేలియా ఓటమితో ఆరంభించింది. డర్బన్ వేదికగా ఇరుజట్ల మధ్య జరిగిన తొలి వన్డేలో ఆతిథ్య సఫారీ జట్టు.. 67 పరుగుల తేడాతో కంగారూలను ఓడించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత ఓవర్లలో 297/8 స్కోరు చేసింది. మాథ్యూ బ్రీట్జె (112) శతకంతో రెచ్చిపోగా ఆఖర్లో మార్కో యాన్సెన్ (75) మెరుపులు మెరిపించాడు. ఛేదనలో ఆసీస్ 41.2 ఓవర్లకు 230 రన్స్‌కే కుప్పకూలింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (60), మాథ్యూ రెన్‌షా (44) పోరాడారు.






# ‘రాకా’.. కోసం 37 మంది.. 92 కెమెరాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘రాకా’. సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే ఈ మూవీ ప్రపంచ రికార్డు సాధించి వార్తల్లో నిలిచింది. ఏకంగా 37 మంది ఒకేసారి మోషన్ క్యాప్చర్ చేయించుకోవడం ద్వారా ‘రియల్ టైమ్ మోషన్-క్యాప్చర్’(వీశిర్‌ౖావశీజూశ్రీవ వీశీఱశీఅ-ఝుజూబతీవస అఅ =ఝుశ్రీ-ుఱఅఎవ) విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకుంది. ఈ రికార్డును అధికారికంగా ధృవీకరించారు. అయితే అసలు ఏంటి ఈ రికార్డ్ అని చాలా మంది సోషల్ మీడియాకు పని చెప్తున్నారు. అదేంటో తెలుసుకుందాం..రండి..!

**ఒకేసారి 37 మంది..**

సాధారణంగా మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని ఒకరు లేదా కొంతమంది నటుల యాక్టింగ్‌ను రికార్డు చేసేందుకు ఉపయోగిస్తుంటారు. కానీ ‘రాకా’ కోసం ఏకంగా 37 మంది యాక్టర్స్ యాక్టింగ్‌ని ఒకే సమయంలో క్యాప్చర్ చేశారు. ఇందులో నాలుగేళ్ల చిన్నారి నుంచి 70 ఏళ్ల వ్యక్తి వరకు వివిధ వయసుల వారు కూడా ఉండడం గమనార్హం. అందరి కదలికలను ఒకరికొకరు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా ట్రాక్ చేయడం ఈ ప్రక్రియలో ప్రధాన సవాలుగా నిలిచింది.

**92 కెమెరాలతో భారీ సెటప్**

ఈ రికార్డు కోసం మేకర్స్ ఏకంగా 92 ఆప్టికల్ మోషన్ క్యాప్చర్ కెమెరాలను ఉపయోగించారట. క్యాప్చర్, కాలిబ్రేషన్, నెట్‌వర్కింగ్, సింక్రనైజేషన్‌తో పాటు రియల్ టైమ్ విజువలైజేషన్, ఫేషియల్ క్యాప్చర్ వంటి టెక్నాలజీలను కూడా ఈ సెటప్‌లో భాగం చేశారని తెలిసింది.

**మోషన్ క్యాప్చర్ అంటే?**

నిజ జీవితంలో ఒక నటుడు చేసే యాక్టింగ్‌ని టెక్నాలజీ ద్వారా రికార్డు చేసి, వాటిని డిజిటల్ లేదా జ+× క్యారెక్టర్‌కు అందించడమే మోషన్ క్యాప్చర్. ‘రాకా’లో మాత్రం ఒకరిద్దరి కదలికలు కాకుండా 37 మంది యాక్టింగ్‌ని ఒకేసారి రికార్డు చేశారు. ఈ స్థాయిలో మోషన్ క్యాప్చర్ చేయడానికి ప్రత్యేకమైన పైప్‌లైన్, వర్క్‌ఫ్లోను చిత్రబృందం సిద్ధం చేసింది. ఇందుకోసం అవసరమైన ప్రత్యేక పరికరాలను లాస్ ఏంజెల్స్ నుంచి తీసుకొచ్చి సొంత మోషన్ క్యాప్చర్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు దర్శకుడు అట్లీ వెల్లడించారు.

**బన్నీ, అట్లీ చేతికి గిన్నిస్ సర్టిఫికెట్**

ఈ రికార్డుకు సంబంధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను అల్లు అర్జున్, అట్లీ అందుకున్నారు. సినిమా విడుదలకు ముందే ఇలాంటి అరుదైన ఘనత సాధించడం ‘రాకా’పై అంచనాలను మరింత పెంచింది. ఇక ఈ సినిమాలో అల్లు అర్జున్‌తో పాటు దీపికా పదుకొణె కీలక పాత్రలో కనిపించనుంది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. భారీ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో తెరకెక్కుతున్న ఈ సినిమా 2027లో ప్రేక్షకుల ముందుకు రానుందని టాక్.

# 64 ఏళ్ల వయసులోనూ అదిరిపోయే స్టంట్స్..

## అర్జున్ సర్జా ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదేనా?



దక్షిణాది సినీ పరిశ్రమలో ‘యాక్షన్ కింగ్’గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ సర్జా ఇప్పటికీ తన ఫిట్‌నెస్‌తో అభిమానులను ఆశ్చర్యపరుస్తూనే ఉన్నారు. 64 ఏళ్ల వయసులోనూ యువకుడిలా కఠినమైన యాక్షన్ విన్యాసాలు చేయగల ఆయన సామర్థ్యానికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.తాజాగా వైరల్ అవుతున్న వీడియోలో అర్జున్ సర్జా ఎంతో సులభంగా గాల్లోకి కాలు ఎత్తి, కరాటే విన్యాసంతో బాటిల్ మూతను ఎగరగొట్టారు. ఈ స్టంట్‌లో ఆయన చూపించిన వేగం, శరీర సౌష్టవం, కాళ్ల ఫ్లెక్సిబిలిటీ చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. వయసు 64కు చేరినా ఆయనలోని చురుకుదనం ఏమాత్రం తగ్గలేదంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అర్జున్ సర్జా ఫిట్‌నెస్‌కు ప్రధాన కారణాల్లో మార్షల్ ఆర్ట్స్ సాధన ఒకటిగా చెప్పొచ్చు. చిన్నతనం నుంచే మార్షల్ ఆర్ట్స్‌పై ఆసక్తి పెంచుకున్న ఆయన.. ఇప్పటికీ కరాటే, కిక్ బాక్సింగ్ వంటి శిక్షణను కొనసాగిస్తున్నట్లు గతంలో పలుమార్లు వెల్లడించారు. శరీరాన్ని చురుకుగా ఉంచేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు యోగా, స్ట్రెచింగ్ వంటి సాధనలకు కూడా ప్రాధాన్యత ఇస్తారని సమాచారం. కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, సమతుల్యమైన ఆహారపు అలవాట్లు కూడా తన ఫిట్‌నెస్‌లో కీలక పాత్ర పోషిస్తున్నాయని అర్జున్ సర్జా గతంలో చెప్పిన సందర్భాలున్నాయి. వయసు పెరిగే కొద్దీ శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవాలంటే నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరమనే విషయాన్ని ఆయన జీవనశైలి చూపిస్తోంది. అర్జున్ సర్జా సినీ ప్రస్థానం విషయానికి వస్తే.. తెలుగులో ఆయన నటించిన తొలి చిత్రంగా ‘మా పల్లెలో గోపాలుడు’ (1985) నిలిచింది. ఆ తర్వాత తెలుగు, తమిళ చిత్రాల్లో వరుస అవకాశాలు అందుకుంటూ దక్షిణాదిలో యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ‘జెంటిల్‌మెన్’, ‘ఒకే ఒక్కడు’, ‘హనుమాన్ జంక్షన్’, ‘ప్రసాద్’, ‘పుట్టింటికి రా చెల్లి’ వంటి సినిమాలు ఆయనకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. తమిళంలో తెరకెక్కిన పలు చిత్రాలు తెలుగులోకి అనువాదం కావడంతో ఆయనకు ఇక్కడ కూడా భారీ అభిమానగణం ఏర్పడింది. ఇప్పటివరకు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో కలిపి 160కి పైగా చిత్రాల్లో నటించిన అర్జున్.. నటుడిగానే కాకుండా దర్శకుడిగానూ తన ప్రతిభను చాటుకున్నారు. ‘సేవగన్’తో దర్శకుడిగా మారిన ఆయన ఆ తర్వాత ‘జై హింద్’, ‘కర్ణ’, ‘ఎజుమలై’, ‘పరశురామ్’, ‘జై హింద్ 2’ వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు.



# ‘ఆ రోజు నాకు రెండో జీవితం దక్కింది’.. ఐదేళ్ల క్రితం ప్రమాదాన్ని గుర్తుచేసుకున్న సాయి దుర్గా తేజ్

మెగా హీరో సాయి దుర్గా తేజ్ జీవితంలో 2021 సెప్టెంబర్ నెలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన.. కొంతకాలం సినిమాలకు దూరంగా ఉండి చికిత్స తీసుకున్నారు. ప్రమాదం నుంచి క్రమంగా కోలుకుని మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. ఇప్పుడు ఆ ప్రమాదం జరిగి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సాయి దుర్గా తేజ్ చేసిన భావోద్వేగ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితం ఇదే రోజున తనకు జీవితంలో రెండో అవకాశం లభించిందని సాయి దుర్గా తేజ్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు అందించిన అండ తన కోలుకునే ప్రయాణంలో ఎంతో కీలకంగా నిలిచిందని చెప్పారు. వారి ప్రేమ, ప్రార్థనలు, సందేశాలు తనకు కష్టమైన రోజుల్లో ముందుకు సాగేందుకు బలాన్ని ఇచ్చాయని గుర్తుచేసుకున్నారు. ప్రమాదంలో ఎదురైన గాయాల నుంచి తాను దాదాపు 90 శాతం వరకు కోలుకున్నానని సాయి దుర్గా తేజ్ తెలిపారు. అయితే మాటతీరు సహా కొన్ని విషయాల్లో ఇంకా పూర్తిగా మెరుగుపడేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రతిరోజూ ఒక్కో అడుగు ముందుకు వేస్తూ కోలుకుంటున్నానని పేర్కొన్నారు. కష్టమైన ప్రతి రోజు, ఎదురుదెబ్బ తగిలిన ప్రతి సందర్భం, వదిలేయడం సులభంగా అనిపించిన ప్రతి క్షణంలోనూ మీ ప్రేమే నాకు బలాన్ని ఇచ్చింది. ఐదేళ్ల తర్వాత కూడా నేను నిలబడి ఉన్నాను. పోరాడుతున్నాను. జీవిస్తున్నాను అనే భావాన్ని ఆయన తన పోస్ట్‌లో వ్యక్తం చేశారు. తన కోసం ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ, పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పినవారికి, ప్రతి సందేశం ద్వారా ప్రేమను పంచుకున్నవారికి సాయి దుర్గా తేజ్ కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి అభిమానుల ప్రేమ కూడా ఒక ముఖ్యమైన కారణమని చెప్పారు. తన ప్రమాదం నుంచి అందరూ ఒక విషయాన్ని నేర్చుకోవాలని సాయి దుర్గా తేజ్ సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించడం చిన్న నిర్ణయంలా కనిపించినా.. ప్రాణాలను కాపాడటంలో అది ఎంతో కీలకమని తన అనుభవం ద్వారా చెప్పారు.ప్రమాదం తర్వాత సాయి దుర్గా తేజ్ మళ్లీ సినిమాల్లోకి రావడం కూడా అభిమానుల్లో ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగించింది. ఇప్పుడు ఆయన వరుసగా సినిమాలు చేస్తూ తన కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. ఇక సాయి దుర్గా తేజ్ నటిస్తున్న తాజా చిత్రం ‘సంబరాల ఏటిగట్టు’. రోహిత్ కేపీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జగపతి బాబు, ఐశ్వర్య లక్ష్మి, శ్రీకాంత్, సాయి కుమార్, అనన్య నాగళ్ల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ నటుడు కూడా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెట్రివేల్ పళనిస్వామి ఛాయాగ్రహణం అందిస్తుండగా.. బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. భారీ యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 12న పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# ‘సిగ్మా’ ప్రీ-రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి!




టాలీవుడ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్, గ్లామరస్ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ‘సిగ్మా’ తమిళనాడు సీఎం, నటుడు విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. కాగా, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-రిలీజ్ వేడుక రేపు హైదరాబాద్‌లోని ప్రఖ్యాత పార్క్ హయత్ వేదికగా వైభవంగా జరగనుంది. ఈ ఈవెంట్‌కు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. స్టార్ డైరెక్టర్‌గా మారుతున్న జేసన్ సంజయ్ మొదటి సినిమా వేడుకకు మెగాస్టార్ గెస్ట్‌గా వస్తుండటంతో ఈ ఈవెంట్‌పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రూ. 500 కోట్ల నేపథ్యంతో సాగే క్రైమ్, గ్యాంబ్లింగ్ మరియు మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ (వీవ్‌ష్ట్రతీఱ =వశ్రీఝుంవ) విడుదల చేస్తోంది. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713